RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 10 జూలై 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:36

## సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ను ప్రారంభించిన సీఎం రేవంత్



రంగారెడ్డి హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు అంతర్భాగం మొత్తంగా కాలుష్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. 2,100 చ.కి.మీ మేరకు విస్తరించి ఉన్న ఓఆర్ఆర్ లోపల కోర్ అర్బన్ ఏరియాలో 1 కోటి 35 లక్షల జనాభా అవసరాలకు అనుగుణంగా నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

మిగతా 4 లో

# రైతు సంక్షేమమే

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**
**తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు ఆశీర్వాద సభకు చింతకాని వేదిక**
**9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ**
**తక్కువ నీటితో అధిక ఆదాయం వచ్చే పంటలపై రైతులు దృష్టి పెట్టాలి**
**150 స్టాల్స్ ఏర్పాటు అంచనాలకు మించి 11 వేల మంది రైతుల హాజరు**
**మెగా రైతు మేళాలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై09 ప్రజాబలం:చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో గురువారం నిర్వహించిన మెగా రైతు మేళాకు రైతులు విశేషంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,



మిగతా 2లో

పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణ సేవలు, మౌలిక వసతుల రంగంలో సుదీర్ఘమైన ముందడుగు

**దేశంలోనే మొట్టమొదటిసారిగా ఎయిమ్స్ లో 'కమ్యూనిటీ రేడియో స్టేషన్' ప్రారంభంలి**
**దేశవ్యాప్తంగా 1,85,000 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా దాదాపు 15 లక్షల మంది ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు**
**కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా**



యాదాద్రిభువనగిరి(బీబీనగర్)జులై 9;కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా బీబీనగర్ ఎయిమ్స్ (AIIMS) లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...

మిగతా 4 లో

## అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి



జహీరాబాద్, జూలై 9 ప్రజా బలం ప్రతినిధి: జహీరాబాద్ మండలం బూడిదిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ను రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సురేష్ కుమార్ షెట్కార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా స్థానిక యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలో నైపుణ్యాభివృద్ధికి ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐ డి సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ యూనుస్, రాష్ట్ర నాయకులు ఉజ్వల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, స్థానిక నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2036 ఒలింపిక్స్ కు

## తెలంగాణ వేదిక కావాలిరేవంత్ రెడ్డి



2036 లో ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించాలని భారతదేశం పోటీ పడుతున్న నేపథ్యంలో ఆ క్రీడల నిర్వహణకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వాలన్న బలమైన ఆకాంక్షను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వ్యక్తం చేశారు. ఆ క్రీడల నిర్వహణకు అనుగుణంగా తెలంగాణ, హైదరాబాద్ నగరాన్ని అన్ని రకాలుగా సర్వసన్నద్ధం చేస్తున్నామని చెప్పారు.

తెలంగాణ క్రీడా వైభవం నూతన అధ్యాయానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. గచ్చీబౌలి స్టేడియం వేదికగా ముఖ్యమంత్రి , ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పీటీ ఉష తో కలిసి గచ్చీబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీకి శుభారంభం పలికారు.




మంత్రి వాకిటి శ్రీహరి , ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపీ జితేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, అధికారులు, విద్యార్థుల సమక్షంలో వాటికి శ్రీకారం చుట్టారు.

క్రీడలను ప్రోత్సహించాలన్న బలమైన ఆకాంక్షతో స్పోర్ట్స్ యూనివర్సిటీని స్థాపించడం పట్ల ఈ సందర్భంగా పీటీ ఉష ముఖ్యమంత్రి కి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వచ్చే నవంబర్లో ఖేలో ఇండియా పోటీలను నిర్వహించడమే కాకుండా 2036 ఒలింపిక్స్ నిర్వహించాలని భారతదేశం భావిస్తున్న నేపథ్యంలో అందుకు తెలంగాణ వేదిక కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. 82 ఎకరాల్లో అత్యాధునిక వసతులతో స్పోర్ట్స్ యూనివర్సిటీని, ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ అకాడమీని ఇక్కడ నిర్మించబోతున్నాం. 2028 డిసెంబరులో ఆ స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించుకోబోతున్నాం అని తెలిపారు.

క్రీడారంగంలో స్పష్టమైన విధానం లేని కారణంగా క్రీడల్లో దేశం వెనుకబడిపోయింది. అందుకే తెలంగాణలో స్పష్టమైన క్రీడా పాలసీని తెచ్చాం. దేశంలో క్రీడా శిక్షణా కేంద్రాలు, యూనివర్సిటీలకు పాలసీ ఉండాలి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో యంగ్ ఇండియా పేరుతో మహాత్మాగాంధీ నడిపిన యంగ్ ఇండియా దినపత్రిక స్ఫూర్తిగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం అని వివరించారు.

మిగతా 4 లో

## పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా జూమ్ సమీక్ష సమావేశం...

## S I R పని తీరుపై రివ్యూ నిర్వహించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమం, బూత్ స్థాయి ఏర్పాట్లు, బీఎల్ఏల పనితీరుపై పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో జూమ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ, నగర ప్రాంతాలలో sir పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

Sir పై చాలా అప్రమత్తంగా ఉండాలని ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ఓట్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

అర్హులైన ప్రతి ఓటర్ ను కాపాడుకోవాలని, ఇది రాజకీయంగా చాలా కీలకమైన సమయమని ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు.

సంస్థాగత నిర్మాణం లో కీలకమైన మండల కమిటీలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న కమిటీల నిర్మాణంలో నాయకులు సమన్వయం తో పని చేసి పూర్తి చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో ఎంపీలు, పార్లమెంట్ ఇంచార్జ్లు, SIR పార్లమెంట్ కోఆర్డినేటర్లు, అసెంబ్లీ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

SIR ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఈ సమీక్ష చేపట్టారు.

సమావేశంలో ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గంలోని పనిజతీరును క్షుణ్ణంగా సమీక్షించిన మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్...

బూత్ల వారీగా జరుగుతున్న SIR ప్రక్రియ, బీఎల్ఏల పనితీరు, ఓటర్ల జాబితా పరిశీలన, అవసరమైన పత్రాల సేకరణ, ప్రతి అర్హ ఓటు పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు.

పనితీరు మెరుగుపర్చాల్సిన ప్రాంతాలపై సంబంధిత ఇంచార్జ్లకు దిశానిర్దేశం చేశారు.

బూత్ స్థాయిలో సమన్వయం మరింత బలోపేతం చేయాలని, ప్రతి బీఎల్ఏ పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

ప్రజాబలం

10 జూలై 2026 శుక్రవారం

## వయనాడ్‌కు ఈ పరిస్థితి ఎందుకు .?

కేరళలో ప్రకృతి ప్రకోపానికి శవాల దిబ్బగా మారిన ప్రాంతాల్లో.. అన్వేషణ, సహాయక చర్యలు యుద్ధప్రాతిపదినక కొనసాగు తున్నాయి. బురద, శిథిలాల నుంచి భారీగా మృతదేహాలు బయటపడుతున్నాయి.: వయనాడ్ పశ్చిమ కనుమల అత్యంత సున్నితమైన పర్యావరణ వ్యవస్థలో ఉంది. ఇక్కడి శిలలు ప్రీకాంబ్రియన్ యుగం నాటి గ్నైస్, స్కిస్ట్ రకానికి చెందినవి, ఇవి చాలా పెళుసుగా ఉంటాయి. ఈ శిలలలో సహజ పగుళ్లు ఉంటాయి, ఇవి వర్షపు నీరు పడ్డ తర్వాత బలహీనమవుతాయి. 2024 కొండచరియ విపత్తుకు ముందు 48 గంటల్లో, 572.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది, ఇది ఐఎండి అంచనా కంటే 200 శాతం ఎక్కువ. వయనాడ్‌లోని వైతిరి తాలూకాను పశ్చిమ కనుమల పర్యావరణవేత్తల ప్యానెల్ పర్యావరణ సున్నిత జోన్-1గా ప్రకటించినప్పటికీ, అభివృద్ధి పనులు ఆగకుండా కొనసాగాయి. హెచ్చరికలను పట్టించుకోలేదు: 2011లో, మాధవ్ గాడ్గిల్ కమిటీ పశ్చిమ కనుమలలోని సున్నితమైన ప్రాంతాల్లో భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మైనింగ్‌పై తాత్కాలిక నిషేధాన్ని సిఫార్సు చేసింది. కేరళ ప్రభుత్వం ఆ నివేదికను పక్కన పెట్టింది. 2024 కొండచరియ విపత్తుకు 16 గంటల ముందు హ్యూమ్ సెంటర్ ఫర్ ఎకాలజీ ఒక హెచ్చరిక జారీ చేసింది, కానీ అది అధికారిక వ్యవస్థలో భాగం కానందున జిల్లా యంత్రాంగం దానిని విస్మరించింది. కేంద్ర ప్రభుత్వం కూడా జూలై 23, 24, 25, 26 తేదీలలో భారీ వర్షాలు, కొండచరియ విపత్తుల గురించి హెచ్చరికలు జారీ చేసింది, కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని సీరియస్‌గా తీసుకోలేదు. అభివృద్ధి పరుగులో పర్యావరణ నిర్లక్ష్యం: గత కొన్నేళ్లుగా వయనాడ్‌లో రిసార్ట్‌లు, రోడ్లు, పర్యాటక సౌకర్యాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. చెట్ల స్థానంలో కాంక్రీట్ కట్టడాలు వచ్చాయి. వర్షపు నీటి తీసుకునే భూమి తగ్గిపోయింది, అస్థిరమైన వాలులపై ఒత్తిడి పెరిగింది. సెప్టెంబర్ 2025 నాటి నివేదిక ప్రకారం, "వయనాడ్ కొండచరియ విపత్తు ప్రకృతి చర్య కాదు, అది మానవుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యం ప్రత్యక్ష ఫలితం." అని తేలింది. శిథిలాల కింద ప్రాణాలతో ఉన్నవారికోసం..రెస్క్యూ బృందాలు గాలిస్తున్నాయి. మరోవైపు ఈ జల ప్రళయానికి.. మానవుడి అత్యాశ, ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమంటున్నారు..పర్యావరణ వేత్తలు. కేరళలో విరిగిపడుతున్న కొండచరియలు.. ఊళ్లకు ఊళ్లనే నాశనం చేశాయి. వాయనాడ్‌లో ఇటీవల సంభవించిన ఘటనలో 295 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా..అనేక మంది ఆ శిథిలాల కిందే చిక్కుకుపోయారు. కనీవినీ ఎరుగని ఈ విపత్తుకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ విడుదల చేసింది. అక్కడ సంభవించిన విలయాన్ని 3డీ రూపంలో చూపించింది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 86వేల చదరపు మీటర్ల భూభాగం జారిపడిపోయినట్లు ఇస్రో అంచనా వేసింది. సముద్రమట్టానికి 1,550 మీటర్ల ఎత్తులో ఈ కొండచరియలు విరిగిపడిన ప్రదేశాన్ని గుర్తించింది. వాయనాడ్‌లో చోటుచేసుకున్న భారీ వినాశనాన్ని అంచనా వేసేందుకు..కార్టోశాట్-3 శాటిలైట్‌తో పాటు ఆ ప్రాంతంలో అంతరిక్షం నుంచి తీసిన 3డీ చిత్రాలను ఇస్రో విశ్లేషించింది. గతంలోనూ అదే ప్రాంతంలో కొండచరియలు విరిగిపడిన విషయాన్ని ఈ చిత్రాల్లో వివరించింది. కేరళలో గత రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలకు వాయనాడ్ ప్రాంతం మొత్తం తడిగా మారిపోయిందని నిపుణులు చెబుతున్నారు. వాయనాడ్ జిల్లాలో ప్రకృతి సృష్టించిన విపత్తు ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి గ్రామాలను నేలమట్టం చేసిన ఘటనలో..మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడటంతో మండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు నామరూపాల్లేకుండా ధ్వంసమైపోయాయి. ముండక్కైలో 150 వరకు ఇళ్లు ఉండగా.. వాటిల్లో 65 పూర్తిస్థాయిలో నేలమట్టమయ్యాయి. శిథిలాలను తొలగిస్తే గానీ లోపల ఎంత మంది ఉన్నారనేది తెలియదని సహాయక బృందాలు చెబుతున్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. యుద్ధప్రాతిపదికన రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన భారత సైన్యం దాదాపు వెయ్యిమందికిపైగా స్థానికులను సురక్షితంగా కాపాడింది. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల నుంచి ప్రజలను రక్షించేందుకు సహాయక బృందాలు తాత్కాలిక వంతెనలను నిర్మించారు. రోడ్డు మార్గాలు ధ్వంసమై రాకపోకలకు వీలులేని ప్రాంతాల నుంచి వీటి ద్వారా ప్రజలను తరలిస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఉపయోగించిన వీటిని.. బెయిలీ వంతెనలంటారు. వాయనాడ్‌లోని బాధిత ప్రాంతాల్లో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ పర్యటించారు. కొండచరియలు విరిగిపడ్డ చురాల్‌మాల ప్రాంతాన్ని పరిశీలించారు. సహాయక చర్యలపై ఆరాతీశారు. రాహుల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ ఎంపీ , నేతలు కూడా కొండచరియలు విరిగిపడ్డ ప్రాంతాన్ని పరిశీలించారు. బాధితులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా కేరళ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రాహుల్‌గాంధీ. కేంద్రం కూడా కేరళకు అండగా ఉండాలన్నారు. సహాయక శిబిరాల్లో ఉన్న వరదబాధితులను కూడా కలిశారు..రాహుల్ , ప్రియాంక. అటు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా వయనాడ్ వెళ్లి విపత్తు పరిస్థితిపై సమీక్షించారు. మరోవైపు మానవ చర్యల వల్లే కేరళలో తరచూ ఇలాంటి ప్రకృతి విపత్తులు జరుగుతున్నాయంటున్నారు..పర్యావరణ వేత్తలు. కేరళకు పశ్చిమాన అరేబియా సముద్రంతో పాటు తూర్పున విస్తారమైన పశ్చిమ కనుమలు.. విస్తరించి ఉన్నాయి. వీటిని ఆస్వాదించేందుకు పర్యాటకులు భారీగా తరలివస్తుంటారు. దాంతో ఎకో టూరిజం పేరుతో హోటళ్లు, రిసార్టుల నిర్మాణం భారీగా జరుగుతోంది. ఇందుకోసం అడవులను కూడా విచ్చలవిడిగా నరికేస్తున్నారు. పర్యావరణపరంగా అత్యంత సున్నిత ప్రాంతమైన పశ్చిమ కనుమలు ఈ పరిణామాలతో తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. 2017, 2018, 2019ల్లో వరుసగా తుఫాన్లు, వరదలు కేరళను ముంచెత్తాయి. ఇప్పుడు వాయనాడ్ విధ్వంసం..కోలుకోలేని దెబ్బతీసింది. కేరళలోని వాయనాడ్, ఇడుక్కి జిల్లాల్లో కొండ ప్రాంతాలపై ఇటీవల నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోవడమే పెను సమస్యగా పరిణమించింది. వేసవిలో తీవ్రమైన ఎండలు, వర్షాకాలంలో మితిమీరిన వానలు పరిపాటిగా మారాయి. దాంతో కొండచరియలు విరిగిపడే ముప్పు నానాటికీ పెరుగుతోంది. బాగా ఎండిన నేలల్లో వాననీరు తక్కువగా ఇంకుతుంది. కొండల పైభాగంలో రాతి శిఖరాలను ఆవరించి ఉండే మట్టి పొరలు వదులుగా ఉంటాయి. భారీ వర్షాలకు తడిసి, వరద ఉధృతికి కొట్టుకుపోతాయి. తాజా విలయమే ఇందుకు ఉదాహరణ. గత ఏడేళ్లలో దేశవ్యాప్తంగా అత్యంత ఎక్కువ సంఖ్యలో కొండచరియలు విరిగిపడ్డ ఘటనలు నమోదైంది కేరళలోనే. దేశవ్యాప్తంగా 3 వేల 782 ఘటనలు జరిగితే..వాటిలో కేరళలోనే 2 వేల 239 ఘటనలు జరిగాయి. పర్యావరణ విధ్వంసంపై కేరళ ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే..వయనాడ్ ఘటనలు నిత్యకృత్యంగా మారుతాయని హెచ్చరిస్తున్నారు..పర్యావరణ వేత్తలు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మంత్రివర్గం రైతుల అవసరాలు, వ్యవసాయ రంగ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందన్నారు.

విత్తనం వేసినప్పటి నుంచి పంట కొనుగోలు వరకు ప్రతి దశలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంపై ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయని, తమ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా చేతల్లో చూపించే ప్రభుత్వమని అన్నారు.

దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన నాగార్జున సాగర్, శ్రీరాం సాగర్, కడెం వంటి సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు నీరందిస్తున్నాయని, గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కుంగిపోవడం ఆ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి కుటుంబానికి వ్యవసాయంతో అనుబంధం ఉందని, అందుకే ఇక్కడ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు.

ప్రభుత్వానికి అనేక సమస్యలు ఉన్నప్పటికీ ధాన్యం, మొక్కజొన్న తదితర పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేశామని తెలిపారు. వ్యవసాయ ఆధునికీకరణ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, ఖమ్మం నుంచి ఆదిలాబాద్ వరకు ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును విస్తరిస్తున్నామని తెలిపారు.

రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యామ్నాయ పంటలపై శాస్త్రవేత్తలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి సహా తెలంగాణ మంత్రివర్గం మొత్తం హాజరవుతుందని అన్నారు.

ప్రస్తుతం రైతులకు అందుతున్న ప్రతి నీటి చుక్క కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే వస్తోందని తెలిపారు. రైతులను మాయమాటలతో మోసం చేసే పార్టీలకు ప్రజలు అవకాశం ఇవ్వబోరని అన్నారు.

రైతు సంక్షేమానికి పునాదులు వేసిన ప్రభుత్వాలను రైతులే కాపాడుకుంటారని, ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్న అబద్ధాలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. చింతకాని మండలంలో మూడు లక్షల మంది రైతులతో భారీ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.

వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను రైతులకు అందించాలనే లక్ష్యంతో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. రైతుల అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని, శాస్త్రవేత్తలు చెప్పే అంశాలను రైతులు శ్రద్ధగా విని గ్రామాలకు తీసుకెళ్లాలని కోరారు.

ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయంతో పాటు ఫిషరీస్, హార్టికల్చర్ తదితర అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జూన్ 30న నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభ వర్షాల కారణంగా జూలై 10వ తేదీకి వాయిదా పడిందన్నారు. తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు సభను చింతకాని మండలంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురవడం లేదని, ఈ ఏడాది నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఎలా వ్యవసాయం చేయాలనే అంశాలపై వ్యవసాయ శాఖ శాస్త్రీయ సూచనలు అందిస్తోందన్నారు.

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వైరా ప్రాజెక్టుకు గోదావరి జలాలు అందించాలని చేసిన విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని వినియోగించుకుంటూ రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకు తరలిస్తున్నామని, దీంతో వర్షాలతో సంబంధం లేకుండా దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు.

తక్కువ కాలంలో, తక్కువ నీటితో పండే పంటలను రైతులు సాగు చేయాలని సూచించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్నను కొనుగోలు చేయలేదని, రైతులు నష్టపోకుండా ఉండేందుకు డిప్యూటీ సీఎం రూ.5 వేల కోట్లు కేటాయించి మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేశారని తెలిపారు.

మొక్కజొన్నతో పాటు జొన్న, సోయా తదితర పంటలను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. మొక్కజొన్న విక్రయించిన రైతుల ఖాతాల్లో మద్దతు ధర చెల్లింపులు రేపటిలోగా జమ చేస్తామని స్పష్టం చేశారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభ చారిత్రక ఘట్టమని, రైతులకు అవసరమైన ప్రతి సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు లక్షలాది మంది రైతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ఉద్యమాలు, పోరాటాలు, వ్యవసాయ రంగంలో ఖమ్మం జిల్లాకు ఘన చరిత్ర ఉందని, జిల్లాలో అత్యధికంగా ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందన్నారు. సంప్రదాయ పంటలతోపాటు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల ద్వారా వచ్చే వేతనం కంటే ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం, ప్రకృతి సహకరించక పోయినా రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు అవసరమైన యూరియాను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమకూరుస్తున్నామని, యూరియా యాప్ ద్వారా అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. యూరియా యాప్ వల్ల దుర్వినియోగానికి అవకాశం లేకుండా పోయిందన్నారు.

రైతులకు వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి విత్తనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రపంచంలో ఉన్న అత్యాధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మెగా రైతు మేళా, రైతు ఆశీర్వాద సభ నిర్వహణకు అద్భుతమైన ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం, అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు.

వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను రైతులకు వివరించేందుకు ఈ మెగా రైతు మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదర్శ రైతులు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలను ఇతర రైతులకు పరిచయం చేయడం కూడా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.

పంట మార్పిడి విధానం అమలు చేయడం, ఎరువుల వినియోగాన్ని తగ్గించడం, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మెగా రైతు మేళా కోసం మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు హార్టికల్చర్, ఫిషరీస్, పశు సంవర్ధక శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మెగా రైతు మేళాకు 5 వేల మంది రైతులు వస్తారని అంచనా వేయగా దాదాపు 11 వేల మంది రైతులు హాజరయ్యారని తెలిపారు. రైతుల కోసం ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సాంకేతిక పరికరాలను ప్రదర్శనకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు ఎలా సాధించాలి, ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో ఎలా వినియోగించు కోవాలి అనే అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్నారని, 'రైతు ఆశీర్వాదం' పేరుతో మూడు లక్షల మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొంటూ, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్ర కూలీ మృతి,22 మందికి తీవ్ర గాయాలు

## క్షతగాత్రులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ








వేములవాడ ప్రజాబలం ప్రతినిధి జూలై - 09 వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం-ఇస్లాం నగర్ మధ్య గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన కూలీ మృతిచెందగా,22 మంది గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన 23 మంది కూలీలు తంగళ్ళపల్లి మండలంలో వరి నాట్ల పనులు ముగించుకుని టాటా ఏసీ (ఆటో ట్రాలీ) వాహనంలో వారు నివసించే బోయిన్పల్లి మండలం కొదురుపాకలోని వారి ఇంటికి తిరిగి వెళ్తుండగా, సిరిసిల్ల నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న నాన్‌స్టాప్ ఆర్టీసీ బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో టాటా ఏసీ వాహనం బోర్లా పడడంతో కూలి మృతి చెందగా,మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, డీఎస్పీ శ్రీనివాసులు, పట్టణ సీఐ వీరప్రసాద్ తో కలిసి ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ హామీ ఇచ్చారు. సీరియస్ గా ఉన్నవారిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించాలని వైద్యులకు సూచించినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధేశాల మెరకుఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు పంపిణీ



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జులై 9 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్వాహకులకు నూతన వస్త్రాల పంపిణీలో భాగంగా(ఫకీర్ ఫైమిధా బేగం (భర్త) హైమద్ లకు నూతన వస్త్రములుపంపిని చెసిన ఉప సర్పంచ్ ముత్యాల ఆంజనేయులు గౌడ్ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ప్రజా క్షేమం కోరే ప్రభుత్వం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే ప్రభుత్వం పేదింటి కల నెరవేర్చే ప్రభుత్వం మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని తెలిపారు ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు ఎ.సామెల్, యూత్ ప్రెసిడెంట్ కేసారం సంజీవ్ ,అశోక్, సంగమేష్, సంగయ్య, అనంతి, నర్సిములు, సురేష్, భాస్కర్ ఇక పార్టీ కార్యకర్తలు పాల్గోనడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పంచలింగాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల ఆంజనేయులు గౌడ్ (ఉప సర్పంచ్ )పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు

# ఇందిరమ్మ ఇల్లు పేదల కుటుంబాల్లో పండగ

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్






**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జులై 9(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పంచలింగల్ గ్రామంలో నిరుపేదలను గుర్తించి అర్హులైన అందరికీ విడుదలవారీగా ఇందిరమ్మయిలు మంజూరు వస్తుందని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ తెలిపారు పంచలింగాల్ గ్రామంలోఇందిరమ్మ ఇల్లు ప్రారశీబించిన కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడు

పంచలింగల్ గ్రామశీ మండలంమర్పల్లి వికారాబాద్ జిల్లా లో పర్గి బుజమ్మ (భర్త) సంగయ్య గారి ఇందిరమ్మ ఇల్లు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మల సురేష్ కుమార్ ఇందిరమ్మ ఇల్లు ప్రారశీబించడం జరిగింది.ఈ కార్యక్రమశీ లో మాజీ మార్కెట్ చైర్మన్ మానిల సురేష్ కుమార్, పంచలింగాల సర్పంచ్ బి.మహేందర్, ఉప సర్పంచ్ ముత్యాల ఆంజనేయులు గౌడ్,వార్డు సభ్యులు ఎ.సామెల్,యూత్ ప్రెసిడెంట్ కేసారంసంజీవ్,అశోక్,రవి,సంగయ్య,సంగమేష్,సోఫీ,భాస్కర్,సురేష్,హరీష్, సంగయ్య, పట్లూరు స్వామి ,అనంత, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గోనడం జరిగింది.

## జహీరాబాద్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి -మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతి




**జహీరాబాద్, జూలై 9 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ నియోజకవర్గంలో పూర్తి స్థాయి ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసి గురువారం వినతిపత్రం సమర్పించారు. జహీరాబాద్ ప్రాంతం అనేక పరిశ్రమలు, వేలాది మంది కార్మికులతో వేగంగా పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కేవలం ఒక ఈఎస్ఐ డిస్పెన్సరీ మాత్రమే ఉండగా, అది కూడా సమర్థవంతంగా పనిచేయడం లేదని వివరించారు. దీంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అవసరమైన వైద్య సేవలు పొందేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పారిశ్రామిక కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో పాటు జహీరాబాద్ నియోజకవర్గం, పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జహీరాబాద్‌లో పూర్తి స్థాయి ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామిని కోరారు.

# ఏపీలో జనాభా వృద్ధి కార్యక్రమం...

అనంతపురం, జూలై 9,ఆంధ్రప్రదేశ్‌లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండి, కాన్పుల మధ్య కనీసం రెండేళ్ల విరామం పాటించిన దంపతులకు నగదు పురస్కారాలు అందించనున్నారు. ఈ విషయాన్ని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని జులై 11వ తేదీ నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ముగ్గురు పిల్లలున్న దంపతులను ప్రతి జిల్లాకు మూడు, అలాగే కాన్పుల మధ్య సరైన దూరం పాటించిన జంటలను ప్రతి జిల్లాకు ఆరు చొప్పున గుర్తించి రూ.5 వేల నగదు బహుమతి అందిస్తారు. ఒకవేళ అర్హులైన దంపతులు ఎక్కువగా ఉంటే లక్కీడిప్ ద్వారా విజేతలను ఎంపిక చేస్తామని, అలాగే ఉత్తమ సేవలందించిన డాక్టర్లు, వైద్య సిబ్బందికి కూడా పురస్కారాలు ఇస్తామని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వ ఈ నిర్ణయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవలి కాలంలో జనాభా పెరుగుదలపై చేసిన వ్యాఖ్యలకు అనుగుణంగా ఉందని చెప్పవచ్చు.

# బాలసదనంలోని చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న మంత్రి సీతక్క

### చిన్నారులకు పాఠశాల బ్యాగులు, పుస్తకాల పంపిణీ



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 09 ములుగు** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క జన్మదిన వేడుకలను ములుగు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసదనంలో గురువారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క బాలసదనంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

చిన్నారులు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయగా,

అనంతరం మంత్రి సీతక్క తన జన్మదినాన్ని పురస్కరించుకుని బాలసదనంలోని చిన్నారులకు పాఠశాల బ్యాగులు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఈ.పీ. ప్రేమలత,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ నిర్మాణం కోసం 5 లక్షల ప్రొసిడింగ్ కాపీ అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి జూలై -09** వేములవాడ బార్ నిర్మాణం కోసం రూ. 5 లక్షల ప్రొసీడింగ్ కాపీని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం రోజున క్యాంప్ కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిట్టల మనోహర్ కు అందజేశారు. ఈ సందర్భంగా బార్ నిర్మాణానికి మరొక 5 లక్షల రూపాయలు అవసరమని అసోసియేషన్ వారు కోరగా సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆధనంగా మరో 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని వారికి హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ సభ్యులు అడగగానే మంజూరు చేసినటువంటి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి ఉపాధి హామీ కూలీలను స్పందించిఆసుపత్రికి తీసుకెళ్లిన గ్రామ సర్పంచ్ రాజు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 9(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలంతుమ్మలపల్లి జిపి లో మొక్కలు నర్సరీ నుండి క్రెడిటోరియం వద్దకు తీసుకెళ్లి నారు అక్కడ మొక్కలు ప్లాంటేషన్ అయిపోయినది తిరిగి వస్తున్న గ్రామంలో కూలీలు ట్రాక్టర్ పైన ఎక్కారు ట్రాక్టర్ ఒక సైడు పైకి లేచింది అప్పుడు కూలీలు అందులో నుండి కింద పడినారు

వారికి చిన్న చిన్న గాయాలు అయినవి వారికి గాయాలు అయిన విషయం తెలిసిన వెంటనే స్పందించి వెంటనే గ్రామ సర్పంచ్ కర్నే రాజు ఉపాధి హామీ కూలీలనువెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లి డాక్టరు ను సంప్రదించడం జరిగిందని తెలిపారు గాయపడినటువంటి వారికి డాక్టరు చెక్ అప్ చేసి టాబ్లెట్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు అందరి ఆరోగ్య పరిస్థితి కొంచెం బాగానే ఉన్నందున వారి వారి గృహాలకు పంపించడం జరిగిందని తెలిపారు



### బిజెపి నాయకురాలు కీర్తి రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్



హైద్రాబాద్ జులై 9 ;బిజెపి నాయకురాలు సామాజికవేత్త,ప్రముఖ వ్యాపారవేత్త కీర్తి రెడ్డి జన్మదిన సందర్భంగా జూబ్లీహిల్స్ లోని ఆమె ఆఫీస్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్, కీర్తి రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆమెకు మంచి భవిష్యత్తు ఉండాలని రాజకీయంగా వ్యాపారంగా మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు కార్యక్రమంలో బిజెపి యువ నాయకుడు గూడూరి శ్రీధర్ రెడ్డి ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు విజయభాస్కర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ను ప్రారంభించిన సీఎం రేవంత్




మొదటి పేజీ తరువాయి

సోలార్ మాడ్యూల్స్ తయారీ రంగంలో ప్రసిద్ధ ప్రిమియర్ ఎనర్జీస్ సంస్థ రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్లో నెలకొల్పిన 5.6 గిగావాట్ల సామర్థ్యం కలిసిన సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు.

ప్రిమియర్ ఎనర్జీ రూపొందించిన మొట్టమొదటి సోలార్ ఆక్సీ ట్రీ ? సోలార్ పవర్డ్ స్ట్రీట్ లైట్, ఎయిర్ క్లీనింగ్ సిస్టమ్ 'ఆక్సీట్రీ'ని, యూనిట్లో సోలార్ మాడ్యూల్కు సంబంధించి వివిధ ఉత్పత్తులను ముఖ్యమంత్రి పరిశీలించారు.

ఈ యూనిట్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు చెన్నై లాంటి మెట్రోపాలిటన్ నగరాలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోని కారణంగానే చాలా కష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని చెప్పారు.

"ఆ నగరాల అనుభవాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలి. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలోని జీడిమెట్ల, బాలానగర్ లాంటి ఇండస్ట్రియల్ పార్కులున్న ప్రాంతాల్లో పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం, దానికితోడు మూసీ నది కాలుష్యంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే 2,100 చ.కి.మీ మేరకు విస్తరించి ఉన్న ఈ కోర్ అర్బన్ రీజియన్ లో పూర్తిగా కాలుష్యరహిత ప్రాంతంగా మార్చాలని సంకల్పించాం. పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించడానికి చట్టం చేశాం.



ఓఆర్ఆర్ బయట పెరి అర్బన్ రీజియన్ ఎకానమి ప్రాంతంలో మాన్యుఫాక్చరింగ్ జోన్ గా గుర్తించాం. ఇక్కడి నుంచి తరలించిన పరిశ్రమలకు అవసరమైన స్థలాలను మాన్యుఫాక్చరింగ్ జోన్ లో కేటాయిస్తాం.." అని ముఖ్యమంత్రి వివరించారు.

"మాన్యుఫాక్చరింగ్ జోన్లో మొట్టమొదటగా ప్రారంభమైన సంస్థ ప్రీమియర్ ఎనర్జీ కావడం ప్రశంసనీయం. కేవలం 12 నెలల కాలంలో యూనిట్ను నెలకొల్పింది" అని ముఖ్యమంత్రి సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు.

"తెలంగాణ రైజింగ్ 2047 విజన్తో రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు ప్రాంతీయ మండళ్లుగా విభజించి సమగ్రమైన ప్రణాళికలతో ముందుకు వెళుతున్నాం. 2034 నాటికి 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్ది, తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టాలన్నది మా సంకల్పం. వైట్ కాలర్ ఉద్యోగాలు కష్టమైన పరిస్థితులను అర్థం చేసుకుని యువత బ్లూకాలర్ జాబ్స్ అందిపుచ్చుకునే దిశగా నైపుణ్యతను పెంచడానికి ఎక్కువ దృష్టి సారించాం. ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలు, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి మొత్తంగా వ్యవస్థలను ఆ దిశగా సిద్ధం చేస్తున్నాం" అని చెప్పారు

"హైదరాబాద్ ప్రపంచంతో పోటీ పడాలంటే ఇప్పుడున్న పెట్టుబడులు, పరిశ్రమలు సరిపోవు. మరిన్ని పెట్టుబడులు, పరిశ్రమలు రావాలి. 2047 నాటికి వంద సంవత్సరాల స్వాతంత్ర్య ఉత్సవాలను జరుపుకోబోతున్న తరుణంలో వెనక్కి తిరిగి చూస్తే ఎక్కడ మొదలయ్యాం. ఎక్కడికి చేరుకోవాలనుకున్నామో ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలి.

పెరిగిన కాలుష్యాన్ని నియంత్రించడానికి సోలార్ ఎనర్జీతో ఆక్సిజన్ పంపింగ్ చేసే యంత్రాలను ప్రీమియర్ ఎనర్జీ రూపొందించడం అభినందనీయం. అలాంటి పరిస్థితులు తలెత్తడంపై అందరూ ఆలోచన చేయాలి. ప్రకృతిని విధ్వంసం చేయడం వల్ల ఇలాంటి తీవ్రమైన పరిణామాలకు దారితీస్తోంది. నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అంతకన్నా ఎక్కువ ప్రజల నుంచి సంపూర్ణ సహకారం ఉండాలి" అని ముఖ్యమంత్రి కోరారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కాలే యాదయ్య, ప్రీమియర్ ఎనర్జీ చైర్మన్ సురేందర్ పాల్ సింగ్ సలూజా, మేనేజింగ్ డైరెక్టర్ చిరంజీవ్ సింగ్ సలూజా, డైరెక్టర్ సుధీర్ మూల , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రేవతి రోహిణి , ప్రభుత్వ అధికారులు, సంస్థ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణ సేవలు, మౌలిక వసతుల రంగంలో సుదీర్ఘమైన ముందడుగు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో దేశంలో ఆరోగ్య సంరక్షణ సేవలు, మౌలిక వసతుల రంగంలో ఒక సుదీర్ఘమైన ముందడుగు పడిందన్నారు.

20వ శతాబ్దం చివరి వరకు దేశంలో న్యూఢిల్లీలో కేవలం ఒకే ఒక్క ఎయిమ్స్ ఉండేది. ఆ తర్వాత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గారి హయాంలో మరో 6 ఎయిమ్స్ సంస్థలను ఏర్పాటు చేయడం జరిగింది.

2014 తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను బలోపేతం చేస్తూ మొత్తం ఎయిమ్స్ ల సంఖ్యను 23కు పెంచడం జరిగిందని చెప్పారు.

వీటిలో ప్రస్తుతం 18 ఎయిమ్స్ సంస్థలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాగా, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయి.

ప్రాథమిక వైద్యం నుండి సూపర్ స్పెషాలిటీ వైద్యం వరకు అనుసంధానం చేస్తూ దేశంలో బలిష్టమైన ఆరోగ్య వ్యవస్థను నిర్మించాము.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1,85,000 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా దాదాపు 15 లక్షల మంది ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుతున్నాయన్నారు.

అలాగే గతంలో కేవలం 370 గా ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్యను ఇప్పుడు 820 మెడికల్ కాలేజీలకు పెంచడం జరిగింది.

వేగంగా విస్తరిస్తున్న బీబీనగర్ ఎయిమ్స్ సేవలు: జూన్ 2022లో మంజూరైన బీబీనగర్ ఎయిమ్స్, కేవలం నాలుగేళ్ల స్వల్ప కాలంలోనే ఎంతో వృద్ధి సాధించి సేవలందిస్తోంది.

దీని కోసం రూ. 1,000 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయగా, ఇప్పటివరకు రూ. 110 కోట్లు ఖర్చు చేశారు. ప్రస్తుతం ఇక్కడ 132 మంది ఫ్యాకల్టీ సభ్యులు, 133 మంది సీనియర్ వైద్యులుసేవలందిస్తున్నారన్నారు.

ఎంబీబీఎస్ పూర్తి చేసిన విద్యార్థులతో పాటు, 24 విభాగాలలో ఎండీ (వీణ), 5 విభాగాలలో డీఎం (DM)/ఎంసీహెచ్ (MCh) వంటి సూపర్ స్పెషాలిటీ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి.

బీబీనగర్ ఎయిమ్స్ ఓపీడీ (ప్రాణ) విభాగంలో అన్ని ప్రధాన స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇక్కడ ప్రతిరోజూ సుమారు 1,800 మంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారు.

ఇన్‌పేషెంట్ కేర్, ఎమర్జెన్సీ సేవలతో పాటు సిటీ స్కాన్, ఎంఆర్ఐ, డెక్సా వంటి అత్యాధునిక పరీక్షల సౌకర్యం ఉంది. 'ఈ–సంజీవని' డిజిటల్ టెలిమెడిసిన్ ద్వారా ఇప్పటివరకు 1,56,000 మంది రోగులకు విజయవంతంగా వైద్య సలహాలు అందించారు.

ఇక్కడ పీఎం–జై (PM-JAY) తో పాటు రాష్ట్ర ప్రభుత్వ 'ఆరోగ్యశ్రీ' పథకాన్ని కూడా వర్తింపజేస్తున్నాము.

ఎయిమ్స్ అనేది కేవలం రోగులకు చికిత్స అందించే కేంద్రం మాత్రమే కాదు, ఇది ఒక అంతర్జాతీయ స్థాయి పరిశోధనా సంస్థ.

బీబీనగర్ ఎయిమ్స్‌లో పరిశోధనల కోసం ఇప్పటివరకు రూ. 64 కోట్ల గ్రాంట్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం 129 రీసెర్చ్ ప్రాజెక్టులపై పనులు జరుగుతుండగా, ఇక్కడి ఫ్యాకల్టీ ఇప్పటివరకు 156 పరిశోధనా పత్రాలను ప్రచురించారు.

దేశంలోనే మొట్టమొదటిసారిగా ఒక ఎయిమ్స్ సంస్థలో 'కమ్యూనిటీ రేడియో స్టేషన్' ప్రారంభించిన ఘనత బీబీనగర్ ఎయిమ్స్‌కే దక్కింది.

ఈ సంస్థ ద్వారా 6 గ్రామాలను దత్తత తీసుకొని, ఇప్పటివరకు 547 ఉచిత వైద్య శిబిరాలను (వీవంఅఝశ్రీ ఝఎజాం) నిర్వహించి, దాదాపు 66,148 మంది గ్రామీణ రోగులకు వైద్య సంరక్షణ అందించడం విశేష మన్నారు.

డిసెంబర్ 2026 నాటికి పూర్తి స్థాయి నిర్మాణం: ఎయిమ్స్ నిర్మాణ పనులపై ఈరోజు సమగ్ర సమీక్ష నిర్వహించాము. ప్రస్తుతం 87% పనులు పూర్తయ్యాయి.

మిగిలిన నిర్మాణ పనులన్నింటినీ పూర్తి చేసి డిసెంబర్ 2026 నాటికి ఈ సంస్థను 100% పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని హామీ ఇస్తున్నాము. ఈ పనులను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారు వారానికోసారి, అడిషనల్ సెక్రటరీ గారు ప్రతి రెండు నెలలకోసారి పర్యవేక్షిస్తున్నారు.

ఇది 2008 నాటి పాత భవనం (గతంలో నిమ్స్ కోసం ఉద్దేశించింది) కావడంతో, దీనిని ఎయిమ్స్ ప్రమాణాలకు అనుగుణంగా మార్చడం, రీస్ట్రక్చరింగ్, రెట్రోఫిట్టింగ్ (రెనోవేషన్) చేయడం ఎంతో సంక్లిష్టమైన పని అని,అయినప్పటికీ అధునాతన వసతులతో రేడియోగ్రఫీ, ఓటీ (OT) కాంప్లెక్స్‌లను త్వరలోనే సిద్ధం చేస్తున్నాము. ఇది వైద్య విద్య, రోగుల సంరక్షణ, పరిశోధన రంగాలలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ' గా నిలవబోతోంది.

ఢిల్లీ ఎయిమ్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ పూర్తి స్థాయిలో పుంజుకోవడానికే 20 ఏళ్లు పట్టింది. కానీ బీబీనగర్ ఎయిమ్స్ గత నాలుగేళ్లలోనే అద్భుతమైన ప్రగతి పథంలో సాగుతోంది.

ఏదైనా ఒక పెద్ద జాతీయ విద్యా వైద్య సంస్థ పూర్తిస్థాయిలో స్థిరపడటానికి కనీసం 10 సంవత్సరాల సమయం పడుతుందన్నారు.

ప్రధాని మోదీ విజన్‌కు అనుగుణంగా, రాబోయే రోజుల్లో బీబీనగర్ ఎయిమ్స్ దక్షిణ భారతదేశంలోనే అత్యుత్తమ అగ్రగామి (పయనీర్) వైద్య సంస్థగా మారుతుంది.

# 2036 ఒలింపిక్స్ కు

## తెలంగాణ వేదిక కావాలిరేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఆఫ్రోఏషియన్ క్రీడలు, ప్రపంచ మిలిటరీ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్ నిర్వహణకు వేదికగా ఉన్న హైదరాబాద్ ఆ తర్వాత గడిచిన 20 ఏళ్లపాటు చెప్పుకోదగిన క్రీడలను నిర్వహించలేదు. 23 ఏళ్ల కిందట నిర్మించిన స్టేడియాలు ఆ తర్వాత పెళ్లిళ్లకు, రాజకీయ కార్యక్రమాలకు వేదికగా ఉపయోగించారు. వాటన్నింటినీ పునరుద్ధరించాలని భావిస్తున్నాం అని స్పష్టం చేశారు.

నిజమైన క్రీడాకారులను సంపూర్ణమైన ప్రోత్సాహకాలను అందించడానికి స్పోర్ట్స్ పాలసీతో పాటు పబ్లిక్ -- ప్రైవేట్ భాగస్వామ్యంలో క్రీడా యూనివర్సిటీని నెలకొల్పాం. ఇందులో ప్రభుత్వం జోక్యం ఉండదు. సంజయ్ గోయంకా, అభినవ్ బింద్రా, కపిల్ దేవ్, కావ్యా మారన్, ఉపాసన రామ్ చరణ్, రవికాంత్ రెడ్డి లాంటి క్రీడలను ప్రోత్సహిస్తున్న వారితో యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. ఈ వర్సిటీ నిర్వహణ విషయంలో వారికే పూర్తి స్వేచ్ఛను ఇచ్చాం అని తెలిపారు. చదువులోనే కాదు, క్రీడల్లో రాణించినా భవిష్యత్తు బాగుంటుందని, క్రీడలపై దృష్టి సారించండి. క్రీడల్లో రాణించి దేశానికి ప్రతిష్ట తీసుకొస్తే అలాంటి వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే బాధ్యతను తెలంగాణ తీసుకుంటుందని ప్రకటించారు.

యువకులు ఈ దేశ సంపద. ఒలింపిక్స్, ఇతర క్రీడలు జరిగినప్పుడు ఏ దేశాలు ఎన్ని గెలిచాయని గమనించినప్పుడు భారతదేశం చివరిస్థానాల్లో నిలుస్తోంది. క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించే విషయంలో పీటీ ఉష లాంటి వారు మాకు అవసరమైన సహకారం అందించాలి. పీటీ ఉష గారి నుంచి నేర్చుకోవలసింది చాలా ఉంది. క్రీడల్లో రాణించడం వల్లే ఈ రోజు రాజ్యసభ సభ్యులు కాగలిగారు అని చెప్పారు.

ఏ రంగంలోనైనా ఉత్తమంగా రాణించాలంటే ఏకాగ్రత ఉండాలి. అప్పుడే రాణించగలుతాం. వందకు వంద శాతం సాధన చేయాలి. ఒకసారి ఓటమి చెందినంత మాత్రాన కుంగిపోవలసిన అవసరం లేదు. ఒక ఓటమి మనల్ని నిరాశపరచకూడదు. ఓటమిని సవాలుగా తీసుకోవాలి అని ముఖ్యమంత్రి గారు ఉద్బోధించారు. వివిధ క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచిన తెలంగాణకు చెందిన ఆరుగురు క్రీడాకారులకు రూ. 7.15 కోట్ల మేరకు నగదు ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా వారికి అందించారు. దీప్తి దివాంజీ (ప్యారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్) కి రూ. 50 లక్షలు, దనుష్ శ్రీకాంత్ (షూటింగ్ – డెఫ్లింపిక్స్) కు రూ. 2.10 కోట్లు, ఈషా సింగ్ (ISSF ప్రపంచకప్ విజేత – వరల్డ్ రికార్డు) కు రూ. 3.3 కోట్లు, నిఖత్ జరీన్ (బాక్సింగ్) కు రూ. 60 లక్షలు, తనిష్క్ మురళీధర్ నాయుడు (షూటింగ్) కు రూ. 53.65 లక్షలు, రావూరి సురభి భరద్వాజ్ (షూటింగ్) కు రూ. 10 లక్షల నగదు ప్రోత్సాహకాలకు సంబంధించి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా చెక్కులను అందించారు.

రాబోవు రోజుల్లో తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్న టోర్నమెంట్స్, లీగ్స్ వివరాలను ఈ వేదికగా ప్రకటించారు. 2026 ఖేలో ఇండియా యూత్ గేమ్స్ (8వ ఎడిషన్) క్రీడలు, జాతీయ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ టోర్నమెంట్స్‌ను తెలంగాణ నిర్వహించబోతోంది.

వీటితో పాటు హాకీ ఇండియా లీగ్, ప్రపంచ పికిల్‌బాల్ లీగ్, ఆర్చరీ ప్రీమియర్ లీగ్, టెన్నిస్ ప్రీమియర్ లీగ్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఇదే సందర్భంగా ముఖ్యమంత్రి Telangana Sports Knowledge on Wheels స్పోర్ట్స్ నాలెడ్జ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# వైసీపీలో రావణ మంటలు

తిరుపతి, గుంటూరు 9, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో విభేదాల పర్వం తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఆ పార్టీలో ఆలోచించి నాయకులు వర్సెస్ దూకుడు కలిగిన నాయకులు అన్నట్టు పరిస్థితి మారింది. ఏపీలో జోసెఫ్ రావణ్ అరెస్ట్ ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఆయనకు వైసిపి మద్దతుగా నిలిచింది. న్యాయ పోరాటానికి సహాయం అందించింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు అయితే చేస్తే తప్పు ఏంటి అని ప్రశ్నించారు. మేము ఉన్నది అందుకే కదా అన్నట్టు మాట్లాడారు.. అయితే తాజాగా మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అందుకు విరుద్ధంగా ప్రకటన చేశారు. జోసెఫ్ రావణ్ కు తమ పార్టీతో అసలు సంబంధం లేదని తేల్చేశారు. అంతర్గతంగా వైసీపీలో పార్టీకి డ్యామేజ్ జరుగుతుందన్న కోణంలోనే పెద్దిరెడ్డి ప్రకటన అని తెలుస్తోంది.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు కూటమి ప్రభుత్వంపై యూట్యూబ్ వేదికగా నిత్య విమర్శలు చేస్తూ వస్తున్నారు జోసెఫ్ రావణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లైన్లో పనిచేస్తున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. తాజాగా ఆయన అరెస్టుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించిన తీరుతో కూడా ఈ అనుమానాలు బలపడ్డాయి. హిందూ దేవుళ్ళతో పాటు దేవతలపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. అవి తీవ్ర ప్రతికూలత చూపాయి. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. రావణ్ అనే వ్యక్తి తమ పార్టీకి చెందిన వాడు కాదని.. తాము అతడిని ఎక్కడినుంచో తీసుకువచ్చి.. కూటమి ప్రభుత్వంపై మాట్లాడించలేదని డిఫెన్స్ మోడ్ లోకి వెళ్లారు. సదరు వ్యక్తి కేవలం పవన్ కళ్యాణ్ ను.. ఆయన విధానాలను మాత్రమే ప్రశ్నించాడని.. దానికి తమకు ముడి పెట్టడం సరికాదని చెప్పుకొచ్చారు. అయితే నిన్నటి వరకు తమ అనుకూల సోషల్ మీడియా నెట్వర్క్ లో.. రావణ్ వీడియోలను విపరీతంగా షేర్ చేస్తూ.. ఓ రేంజ్ లో ఓనర్ షిప్ తీసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు ఒక్కసారిగా ప్లేట్ ఫిరాయించడంతో అసలు సీన్ అర్థం అవుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూటర్న్ తీసుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఆయన పాత వీడియోలు వెలుగులోకి వచ్చాయి. రావణ్ గతంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పై అత్యంత ఘోరమైన, వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఏకంగా దేశ సార్వభౌమత్వాన్ని, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడిన వీడియోలు వైరల్ అయ్యాయి. అటువంటి వ్యక్తిని నెత్తిన పెట్టుకుంటే బిజెపికి కోపం వస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భయపడుతోంది. అందుకే దానిని వదిలించుకునే పనిలో పడింది. జోసెఫ్ రావణ్ కు మద్దతు తెలిపితే తప్పు ఏంటి అని అంబటి రాంబాబు ప్రశ్నించగా.. ఇప్పుడు అసలు తమకు ఆయనతో సంబంధం లేదని తేల్చేశారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. దీనిపై పార్టీలో చర్చ నడుస్తోంది. దూకుడు గల నేతలను నియంత్రించకపోతే పార్టీకి నష్టమన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. మరి జగన్ మోహన్ రెడ్డి ఎలా స్పందిస్తారో చూడాలి.

మరోవైపు తాజాగా జోసెఫ్ రావణ్ కు చెందిన సెల్ఫోన్లో అశ్లీల వీడియోలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈనెల ఒకటి నాయన అరెస్ట్ అయ్యారు. ఆ సమయంలో ఫోన్ చేస్తాను విశ్లేషించిన పోలీసులు అందులో కీలక సమాచారం ఉన్నట్లు తెలుసుకున్నారు. అయితే అప్పటికే రావని తెలివిగా తన ఫోన్లోని వీడియోలను డిలీట్ చేసినట్లు తెలుస్తోంది. అలా డిలీట్ చేసిన డేటా కోసం ఫోన్ ను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు. ఆ ల్యాబ్ నుంచి వచ్చిన నివేదిక షాకింగ్ అనిపిస్తోంది. అమాయక యువతులను టార్గెట్ గా చేసుకుని వారితో అసభ్యకరంగా ప్రవర్తించడం.. ఏకాంతంగా ఉన్న సమయంలో ఫోటోలు, వీడియోలు తీసి బ్లాక్మెయిల్ చేసినట్లు సమాచారం. ఈ కేసులో ఇప్పుడు మరో కోణం దొరికింది పోలీసులకు. రావణ్ బారిన పడిన బాధితులు ఎంతమంది ఉన్నారన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేశారు. డేటా ఆధారంగా పదిమంది బాధితులను గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో మరింత కఠినమైన కేసులు జోసెఫ్ రావణ్ పై మోపే అవకాశం ఉంది.ఇప్పటికే కఠినమైన చట్టం కింద కేసు నమోదు చేశారు. మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేసేలా, సాయుధ తిరుగుబాటును ప్రోత్సహించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదుతో రావణ్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. దేశ సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రతకు భంగం కలిగిస్తూ దేశద్రోహానికి పాల్పడ్డారంటూ పలు సెక్షన్ల కింద, చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం ( ఉపా ) సెక్షన్ల కింద అభియోగాలు మోప్తారు. కోర్టులో హాజరు పరచగా ఈనెల 18 వరకు రిమాండ్ విధించారు. అయితే ఇప్పుడు కొత్తగా అమాయక యువతులను టార్గెట్ చేసి.. అశ్లీలంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై అదనపు సెక్షన్లు నమోదు చేసే ఛాన్స్ కనిపిస్తోంది.

# చిత్తూరు జిల్లాల్లో బంగారు గనులు

తిరుపతి, జూలై 9, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమలో బంగారు గనుల అన్వేషణలో ఉంది. కర్నూలు జిల్లా జొన్నగిరి, చిత్తూరు జిల్లా కుప్పంలో బంగారు గనుల్ని గుర్తించగా.. శ్రీసత్యసాయి జిల్లా జౌకల, రామగిరి ప్రాంతంలో గనులు ఉన్నట్లు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో పరిశోధనలు చేసి త్వరలోనే స్పష్టతకు రానున్నారు. జౌకల ప్రాంతంలో మొత్తం ఆరు బ్లాకులు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం నాలుగు దశల్లో బంగారం నిక్షేపాలపై రీసెర్చ్ చేసి నివేదికను సమర్పించనున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో బంగారం నిక్షేపాలు ఒక్కొక్కటిగా బయటుకొస్తున్నాయి. ఇటీవల కర్నూలుజిల్లా జొన్నగిరిలో బంగారం గనులు ప్రారంభంకాగా.. చిత్తూరు జిల్లా కుప్పంలోనూ బంగారు గనులున్నాయని గుర్తించారు. తాజాగా సత్యసాయి జిల్లాలో బంగారం నిక్షేపాలు ఉన్నాయని తేలింది. రాష్ట్ర ప్రభుత్వం సత్యసాయి జిల్లాలోని ఎన్పీకుంట మండలం జౌకల ప్రాంతంలో ఖనిజాన్వేషణ ప్రక్రియను వేగవంతం చేసింది. గతంలోనే ఇక్కడ భారీగా బంగారం నిక్షేపాలు ఉన్నాయని పరిశోధనల్లో తేలింది. ఈ ప్రాంతంలో బంగారం ఎంతమేరకు ఉందో స్పష్టత కోసం రీసెర్చ్ చేసేందుకు సిద్ధమయ్యారు. బంగారాన్ని అన్వేషించేందుకు ఆరు ప్రైవేట్ ఏజెన్సీలకు బాధ్యతలు అప్పగించారు. జౌకల ప్రాంతంలో మొత్తం ఆరు బ్లాకులు ఉండగా.. నాలుగు దశల్లో పరిశోధన చేయనున్నారు. ఈ పరిశోధనలు పూర్తయ్యాక నివేదికల్ని పరిశీలించి బంగారం నిక్షేపాలపై ఒక అవగాహనకు వచ్చాక మైనింగ్‌కు అనుమతిస్తారు.వాస్తవానికి 2015లోనే శ్రీ సత్యసాయి జిల్లా జౌకల ప్రాంతంలో ఉన్న ఆరు బ్లాకుల్లో బంగారం నిక్షేపాలపై మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ట్రస్ట్ పరిశోధనలు చేసింది. కర్ణాటకలోని కోలార్ గ్రీన్‌స్టోన్ బెల్ట్‌తో ఈ ప్రాంతం పోలి ఉందని.. నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. 2022లో ఈ పరిశోధనలు జీ4 దశలో ఆగిపోవడంతో ఈ ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా ఏపీ ప్రభుత్వం ఆగిపోయిన జీ4 దశ నుంచి మళ్లీ బంగారం నిక్షేపాలపై పరిశోధనల్ని ప్రారంభించనుంది. ఈ ప్రాంతంలో పూర్తిస్థాయిలో పరిశోధనల తర్వాత స్పష్టత వస్తుందని చెబుతున్నారు. ఒకవేళ నిక్షేపాలు ఉంటే తవ్వకాలకు అనుమతి ఇస్తారు.ప్రస్తుతం బంగారం నిక్షేపాలు ఉన్నాయని చెబుతున్న జౌకల వెలిగల్లు గ్రీన్‌స్టోన్ బెల్ట్ కొత్తపల్లి బ్లాక్ ప్రాంతంలో ఉంది. ఈ ఏరియాలో ఆరు బ్లాకుల్లో 5,560 హెక్టార్లలో పూర్తిస్థాయి పరిశోధనలు చేయనున్నా?. 2001లోనే ఇక్కడ ప్రాథమికంగా బంగారం నిక్షేపాల కోసం అన్వేషించగా.. ఓ సంస్థ ఖనిజాన్వేషణ చేసేందుకు లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకుంది.. కానీ ఆ తర్వాత అడుగులు ముందుకు పడలేదు. జౌకల ప్రాంతం మాత్రమే కాదు రామగిరి, రొద్దం ప్రాంతంలోనూ బంగారు నిక్షేపాలు ఉన్నాయని గుర్తించారు. ఇక్కడ గనుల్ని వేలం ద్వారా ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని ఆలోచన చేస్తోంది ప్రభుత్వం.కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో ఇటీవల బంగారు గనుల్లో ఉత్పత్తి ప్రారంభమైంది. జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బంగారానని వెలికితీస్తోంది. తాజాగా చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో బంగారు గనులు ఉన్నట్లు గుర్తించారు. గుడుపల్లె మండలం చిగురుగుంట–బిసానత్తం బ్లాక్‌లో బంగారం ఉందని తేల్చారు. ఈ ప్రాంత కర్ణాటకలోని కేజీఎఫ్ ప్రాంతానికి 27 కిలోమీటర్ల దూరంలో ఉండటం విశేషం. ఈ ఏడాది ఈ బంగారు గనుల కోసం టెండర్ల పిలిచి అనంతరం రద్దు చేశారు. తాజాగా మరోసారి టెండర్లు పిలవాలని భావిస్తున్నారు. మొత్తానికి రాయలసీమలోని కర్నూలు, చిత్తూరు, శ్రీసత్యసాయి జిల్లాల్లో బంగారం బయటపడింది.

# చైనాకు చెక్ పెట్టినట్టేనా

ఇటానగర్, జూలై 9, ఇటీవల కాలంలో మన చుట్టూ ఉన్న సముద్ర ప్రాంతాలలో పట్టు సాధించడానికి చైనా అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తోంది. పాకిస్తాన్ దేశంతో దోస్తీ కడుతోంది. బంగ్లాదేశ్ తో కూడా మైత్రి కొనసాగిస్తోంది. చివరికి చిన్న చిన్న దేశాలను కూడా వదిలిపెట్టడం లేదు. తద్వారా భవిష్యత్ కాలంలో ఏవైనా పరిణామాలు జరిగితే.. మన దేశాన్ని ఇబ్బంది పెట్టడానికి చైనా అందించిన ఏ అవకాశాన్ని కూడా వదిలిపెట్టడం లేదు. సహజంగానే చైనా దుర్మార్గమైన దేశం. తన ప్రయోజనాల కోసం ఏమైనా చేసే దేశం. అలాంటప్పుడు చైనాతో జాగ్రత్తగా ఉండాలి. చైనా తో స్నేహం కొనసాగించే దేశాలతో భారత్ మరింత అప్రమత్తంగా ఉండాలి. ఇదే సమయంలో వ్యూహాత్మక ధోరణి ప్రదర్శించాలి.సరిగ్గా ఇదే ఆలోచనతో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇండోనేషియా దేశంలో పర్యటిస్తున్నారు. కీలకమైన ఒప్పందాలు చేసుకుంటున్నారు. అయితే అక్కడితోనే నరేంద్ర మోడీ ఆగిపోవడం లేదు. చైనాకు ఏకకాలంలో చెక్ పెట్టే విధంగా ఇండోనేషియాతో ఆయన ఒప్పందాలకు కుదుర్చుకున్నారు. ఇందులో ప్రధానమైనది మలక్కా జల సంధి వద్ద నిర్మిస్తున్న సబాంగ్ పోర్ట్.ఈ పోర్టును భారత్.. ఇండోనేషియా దేశాలు కలిసి సంయుక్తంగా నిర్మిస్తాయి. మలక్కా జల సంధి ద్వారా 40% గ్లోబల్ ట్రేడ్ జరుగుతుంది. చైనా టోటల్ మారీ టైం ట్రేడ్ 60 నుంచి 70% ఇక్కడ నుంచే సాగుతూ ఉంటుంది. ఈ జలసంధికి 100 మైళ్ళ దూరంలో భారత్.. ఇండోనేషియా కలిసి సభాంగ్ పోర్టు నిర్మిస్తున్నాయి. దీంతోపాటు భారత్ ఇండోనేషియా తో కలిసి అత్యంత వ్యూహాత్మకమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంది.. ఇటీవల కాలంలో హోర్మోజ్ జల సంధి మూతపడితే ప్రపంచం ఏ స్థాయిలో ఒత్తిడి ఎదుర్కొందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నేటి ఆధునిక కాలంలో కూడా చాలావరకు సరుకు రవాణా జల సందుల మీదుగానే సాగుతూ ఉంది. అలాంటప్పుడు వ్యూహాత్మకంగా పోర్టులు నిర్మించుకుంటే భవిష్యత్తు కాలంలో వచ్చే ఇబ్బందులను సులువుగా ఎదుర్కోవచ్చు.సబాంగ్ పోర్టు ద్వారా భారత చైనాకు చెక్ పెడుతుంది. ఎలాగంటే చైనాకు సంబంధించిన ట్రేడ్ లో సింహభాగం ఇక్కడి నుంచే కొనసాగుతూ ఉంటుంది.

అలాంటప్పుడు భారత్ ఇక్కడ పోర్ట్ నిర్మిస్తే.. చైనా ఒకవేళ భవిష్యత్తు కాలంలో తోక జాడించే కార్యక్రమాలకు శ్రీకారం చుడితే.. భారత్ ఇక్కడ అడ్డుకోవచ్చు. ఫలితంగా చైనాకు వాణిజ్యపరంగా ఎదురు దెబ్బ తగులుతుంది. చైనా జుట్టు మన చేతిలో ఉండాలంటే కచ్చితంగా ఇండోనేషియా మనకు అనుకూలంగా ఉండాలి. అన్నిటికంటే ఇక్కడి పోర్టు మీద మన పెత్తనం ఉండాలి. అందువల్లే నరేంద్ర మోడీ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇండోనేషియాతో ఒప్పందం కుదుర్చుకున్నారు.

# నిన్న సురేఖ.. ఇవాళ జూపల్లి
## మంత్రుల మధ్య సమన్వయలోపం

హైదరాబాద్, జూలై 9, తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు, మంత్రుల మధ్య సమన్వయ లోపం ఇప్పుడు పతాక స్థాయికి చేరినట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వడం లేదని మంత్రులు అసంతృప్తికి గురవుతున్నారు. అదే సమయంలో మంత్రులను కాదని ఇతర నేతల్ని ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు కూడా మూటగట్టుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పలువురు సీనియర్ మంత్రులకు గ్యాప్ పెరిగింది. ముఖ్యంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ వ్యవహారాలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని డిఫెన్స్‌లోకి నెట్టేయడమే కాకుండా, ఢిల్లీ దాకా వివాదం ముదిరేలా చేస్తున్నాయి.ఈ వివాదాల పరంపరలో మొదటగా ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఇరుక్కుపోయారు. తన పరిధిలో లేని ఆర్థిక శాఖ వ్యవహారాలపై ప్రతిపక్ష బీఆర్‌ఎస్‌కు సవాల్ విసిరి, తెలంగాణ భవన్‌కు వస్తానని ఛాలెంజ్ చేయడం జూపల్లికి పెద్ద తలనొప్పిగా మారింది. ఈ అవకాశాన్ని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు అత్యంత తెలివిగా వాడుకుని కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లో పడేశారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ.. ఛాలెంజ్ చేసినవాడు నేరుగా చర్చకు వెళ్లి తేల్చుకోవాలి కానీ, పార్టీని ఇరకాటంలో పెట్టడం ఎందుకు అని అంతర్గత సమావేశాల్లో వ్యాఖ్యానించినట్లు లీకులు వచ్చాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన జూపల్లి, సోమవారం సీఎం నిర్వహించిన పర్యాటక శాఖ అధికారిక సమీక్షకు కూడా డుమ్మా కొట్టి, కొల్లాపూర్ బావిలో ఈత కొడుతున్న వీడియోలు రిలీజ్ చేశారు. మరోవైపు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సైతం సీఎం రేవంత్ రెడ్డి తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. కడియంపై అసంతృప్తి లేఖ రాసినప్పటికీ..కడియంకు సీఎం ప్రోత్సాహం ఉందని ఆమె నమ్ముతున్నారు. అదే సమయంలో యాదగిరిగుట్ట ఆలయ బోర్డు ఏర్పాటు, చైర్మన్ నియామకం వంటి అంశాల్లో కనీసం దేవాదాయ శాఖ మంత్రి అయిన తనకు సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంపై ఆమె కినుక వహించినట్లుగా తెలుస్తోంది. రాష్ట్ర క్యాబినెట్‌లో ఏకైక బీసీ మహిళా మంత్రిగా ఉన్న తనను ఒకేసారి రెండు ప్రధాన అంశాల్లో టార్గెట్ చేస్తూ, తీవ్ర అవమానానికి గురిచేస్తున్నారనే భావనలో కొండా సురేఖ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలోనూ వరంగల్ రాజకీయాల్లో ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో, స్థానిక ఎమ్మెల్యేలతో కొండా కుటుంబానికి గ్యాప్ వచ్చింది. ఇప్పుడు ఏకంగా తన స్వంత శాఖలోనే ముఖ్యమంత్రి కార్యాలయం నేరుగా జోక్యం చేసుకుంటూ బోర్డులను ఖరారు చేయడంపై ఆమె తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఈ వరుస పరిణామాలతో తీవ్రంగా కలత చెందిన కొండా సురేఖ.. రాష్ట్ర నాయకత్వం తీరుపై నిరసన తెలుపుతూ ఏఐసీసీ హైకమాండ్‌కు నేరుగా ఒక ఘాటు లేఖ రాయడానికి సిద్ధమవుతున్నట్లు పార్టీ అంతర్గత వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.ఈ గ్యాప్ రావడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న సెంట్రలైజ్డ్ పవర్ శైలియేనని తెలుస్తోంది. కాంగ్రెస్‌లో సుదీర్ఘ కాలంగా ఉన్న సీనియర్ నేతలు, తాము రేవంత్ కంటే సీనియర్లమని భావించే మంత్రులు.. సీఎంవో నుంచి వచ్చే ఆదేశాలను సులభంగా జీర్ణించుకోలేకపోతున్నారు. మరోవైపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ వంటి వారు కూడా కొన్ని విషయాల్లో అసంతృప్తితో ఉన్నప్పటికీ బహిర్గతం చేయడం లేదు. కానీ జూపల్లి, కొండా సురేఖలు తమ అసంతృప్తిని పరోక్షంగా, ప్రత్యక్షంగా బయటపెట్టడం చర్చనీయాంశమైంది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రుల మధ్య అంతర్గత సమన్వయం పూర్తిగా దెబ్బతిన్నదనే విషయాన్ని ఈ తాజా పరిణామాలు రుజువు చేస్తున్నాయి. గ్రేటర్ మున్సిపల్ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో.. క్యాబినెట్ సహచరులే ఇలా తిరుగుబాటు జెండా ఎగరేయడం, లేఖలు రాయడం రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమకు సవాల్‌గా మారింది. మరి ఈ అంతర్గత చిచ్చును అధిష్ఠానం జోక్యం చేసుకుని సద్దుమణిగేలా చేస్తుందా.. లేక రాబోయే రోజుల్లో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ద్వారా అసంతృప్తులకు చెక్ పెడతారా అనేది వేచి చూడాల్సిందే.

# పవన్ పై మైండ్ గేమ్ ...



కాకినాడ, జూలై 9 జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయ అనుభవ లేమి స్పష్టంగా కనిపిస్తుంది. ఆయనను ట్రాప్ లాగేందుకు కొందరు మిత్ర పక్షాల నేతలే ప్రయత్నిస్తున్నారని జనసేన నేతలు అభిప్రాయపడుతున్నారు. తమ చేతికి మట్టి అంటకుండా పవన్ కల్యాణ్ ను బద్నాం చేయాలని చూస్తున్నారన్న వాదన జనసేన నేతల్లో ఎక్కువగా వినిపిస్తుంది. జనసేన నేతలు సోషల్ మీడియాలోనూ ఇదే రకమైన కామెంట్స్ చేస్తున్నారు. జనసేన అధినేతగా, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ పై విమర్శలు చేసినప్పుడు ఖచ్చితంగా మిత్ర పక్షాలు అండగా నిలబడాల్సి ఉంటుంది. పవన్ కల్యాణ్ కూటమిలోని మిగిలిన మిత్రపక్షాల నేతలకు ఇబ్బంది పరిస్థితులు వచ్చినప్పుడు పవన్ కల్యాణ్ నేరుగా స్పందిస్తారు. చివరకు హోం మంత్రి అనితపై కామెంట్స్ చేసినా పవన్ వెంటనే స్పందిస్తారు. కానీ అదే పవన్ కల్యాణ్ పై విమర్శలు వచ్చినప్పుడు మాత్రం ఎవరూ స్పందించరు. పవన్ కల్యాణ్ కు ఇది అర్థమవుతుందా? అని కొందరు జనసైనికులు నేరుగా ప్రశ్నిస్తున్నారు. ఇటీవల యూట్యూబర్ రావణ్ విషయంలో అదే జరిగిందని జనసైనికులు గుర్తు చేస్తున్నారు. యూట్యూబర్ రావణ్ పవన్ పై విమర్శలు చేసినప్పుడు మూడు పార్టీల నేతలు స్పందించాలి. రావణ్ కు అనుకూలంగా ప్రకాశ్ రాజ్ వంటి వారు వచ్చి సోషల్ మీడియాలో మాట్లాడుతున్నప్పటికీ పవన్ కల్యాణ్ కు మద్దతుగా కూటమి నేతలు కలసి రాలేదన్నది అందరూ అభిప్రాయపడుతున్నారు. దీనికి కారణం ఏంటి? పవన్ కల్యాణ్ ను ఒక వర్గం నుంచి దూరం చేయాలన్న ప్రయత్నమేనా? లేక రావణ్ ను విమర్శిస్తే ఆ సామాజికవర్గం ఓటర్లను దూరం చేసుకోవడం ఇష్టంలేని కూటమిలోని మిత్రపక్షాలు ఈ వివాదానికి దూరంగా ఉన్నాయి. . తమకు ఏం పట్టనట్లు వ్యవహరించాయి. రావణ్ పై దేశద్రోహం నేరం కింద కేసు నమోదు చేయడంపై కూడా విమర్శలు వచ్చాయి. వాటిని ఖండించేవారు కూడా లేరు. తిరుమల లడ్డూ విషయం నుంచి అన్ని అంశాల వరకూ పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వం కష్టాల్లో ఉన్నప్పుడు వెంటనే రియాక్ట్ అవుతారు. కానీ అదే పవన్ కష్టాల్లోఉన్నప్పుడు ఎందుకు కూటమి నేతలు ముందుకు రారని కొందరు జనసైనికులు నేరుగా సోషల్ మీడియాలోనే ప్రశ్నిస్తున్నారు. అయితే పవన్ కల్యాణ్ ఇవేమీ పట్టించుకునే పరిస్థితి లో లేరని, ఆయన తనపై వచ్చే విమర్శలకు తానే సమాధానం చెప్పుకోవాలని నిర్ణయించుకోవడంతోనే ఈ రకమైన పరిస్థితి ఏర్పడిందని జనసేన నేతలు అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద కూటమిలోని మిత్ర పక్షాలు పవన్ కు ఎందుకు అండగా నిలబడటం లేదన్న జనసైనికుల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆ పార్టీలపైనే ఉంది. శత్రువులతో యుద్ధం చేయవచ్చు. కానీ మిత్రులుగా ఉన్న వారే ఇలా చేస్తే ఎలా అని కొందరు ప్రశ్నిస్తున్నారు.

# ఇండియన్ రైల్వే... నాన్ స్టాప్

ముంబై, జూలై 9, (న్యూస్ పల్స్) భారతీయ రైల్వే మరో అద్భుతం చేసింది. ఇప్పటికే ప్రమాదాల నివారణకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తుంది. రైల్వేకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో రైల్వే ట్రాక్లను పెంచుతుంది. కొత్త రైల్వే మార్గాలు ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలో రైల్వే ఇంజనీరింగ్ వ్యవస్థ మరో అద్భుతం చేసింది.. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ మరో ట్రైన్‌తో పక్కపక్క ట్రాక్‌లపై ఆగకుండా, వేగంగా పయనిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. గతంలో ఎక్స్‌ప్రెస్ లేదా వీఐపీ ట్రైన్లు వస్తే ఇతర ట్రైన్లను స్టేషన్ వద్ద నిలిపేసేవారు. ఇప్పుడు రెండు ట్రైన్లు స్వేచ్ఛగా, సురక్షితంగా వెళ్తున్నాయి. నెటిజన్లు దీన్ని "నయా భారత్.. పాత రోజులు పోయాయ్!" అంటూ ప్రశంసిస్తున్నారు. బీజేపీ కూడా ఈ వీడియోను ట్వీట్ చేసింది.వీడియోలో వందే భారత్ ట్రైన్ మరో సాధారణ ట్రైన్‌తో పక్కపక్కనే ట్రాక్‌పై దూసుకెళ్తున్న దృశ్యం కనిపిస్తుంది. రెండు ట్రైన్లు ఆగకుండా, ఒకదాని వేగాన్ని మరొకటి అడ్డుకోకుండా వెళ్తున్నాయి. దీన్ని చూసిన వారు "ఇది ఇంజనీరింగ్ మార్వెల్", "పాత రోజులు పోయాయి", "మోడర్న్ టెక్ సిగ్నలింగ్‌కు థాంక్స్" అని కామెంట్లు చేస్తున్నారు. ఈ వీడియో రైల్వే అభివృద్ధిని ప్రతిబింబిస్తుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. భారతీయ రైల్వేల్లో మాన్యువల్ సిగ్నలింగ్ వ్యవస్థ ఉండేది. ఎక్స్‌ప్రెస్ లేదా ముఖ్యమైన ట్రైన్లు రాగా, ఇతర ట్రైన్లను స్టేషన్ వద్ద ఆపేవారు. ఇది సేఫ్టీ కారణాలు, ప్రయారిటీ ఇవ్వడం, ట్రాక్ సామర్థ్యం తక్కువగా ఉండడం వల్ల జరిగేది. ఫలితంగా ప్రయాణ సమయం పెరిగేది, ట్రైన్ల సామర్థ్యం పూర్తిగా వినియోగం కాకుండా పోయేది. ఇప్పుడు పరిస్థితి మారింది. డబుల్ ట్రాకింగ్, ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్, కేంద్రీకృత ట్రాఫిక్ కంట్రోల్ వంటి ఆధునిక సాంకేతికతలు వచ్చాయి. ఇవి ట్రైన్లను ఒకదానితో ఒకటి సురక్షితంగా, సమన్వయంగా నడపడానికి వీలు కల్పిస్తున్నాయి. రెండు ట్రైన్లు పక్కపక్క ట్రాక్‌లపై ఆగకుండా వెళ్లడం ఇప్పుడు సాధారణం అవుతోంది.ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థ రైల్వేల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. ట్రైన్ల మధ్య దూరం తగ్గించి, ఎక్కువ ట్రైన్లను నడపవచ్చు. మానవ తప్పిదాలు తగ్గుతాయి. వేగం పెరుగుతుంది, సమయం ఆదా అవుతుంది. సేఫ్టీ స్థాయి పెరుగుతుంది. వందే భారత్ వంటి సెమీ హై–స్పీడ్ ట్రైన్లు ఈ వ్యవస్థతో మరింత సమర్థవంతంగా నడుస్తున్నాయి. రైల్వేల్లో జరుగుతున్న సాంకేతిక విప్లవానికి ఇది మరో చిహ్నం.గత కొన్నేళ్లలో రైల్వేలు డబుల్ ట్రాకింగ్, ఎలక్ట్రిఫికేషన్, కొత్త ట్రైన్లు, స్టేషన్ల ఆధునీకరణ వంటి అనేక మార్పులు చేశాయి. ఫలితంగా ప్రయాణ సమయం తగ్గింది. ట్రైన్ల సంఖ్య పెరిగింది.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయి. తాజాగా రెండు ట్రైన్లు ఆగకుండా వెళ్లడం రైల్వేల సామర్థ్యం, సేఫ్టీ, సాంకేతికత మూడూ మెరుగుపడ్డాయని అర్థం.ఈ వైరల్ వీడియో భారతదేశం ఆధునికీకరణ వైపు అడుగేస్తున్నట్లు చూపిస్తోంది.

మోడర్న్ టెక్నాలజీ, మెరుగైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వల్ల ప్రజల జీవితాలు సులభతరం అవుతున్నాయి. ఇంకా మెరుగైన సిగ్నలింగ్ వ్యవస్థలు, హై–స్పీడ్ రూట్లు, మరిన్ని వందే భారత్ ట్రైన్లు వస్తే రైల్వేలు మరింత వేగవంతం, సురక్షితం అవుతాయి.

# తులం బంగారం హామీపై ఇంకెన్నాళ్లు

హైదరాబాద్, జూలై 9, తెలంగాణ ప్రభుత్వం పథకాల అమలు విషయంలో ఇప్పటికే ఎన్నో విమర్శలు ఎదుర్కొటోంది. దానికి తోడు ప్రజలకు ఇస్తామని ప్రకటించిన తులం బంగారం హామీకి ఇప్పుడు తిలోదకాలు ఇచ్చారు. కల్యాణ లక్ష్మి పథకంలో భాగంగా పెళ్లికి తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టారు. ఈ పథకంపై పెళ్లిళ్లు చేసుకుంటున్న వారు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. ఆయితే దాన్ని ఇవ్వలేమని బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తాము హామీ ఇచ్చినప్పుడు రూ.యాభై వేలు ఉన్న బంగారం ధర ఇప్పుడు లక్ష దాటిందని అందుకే ఆ ఖర్చును ప్రభుత్వం భరించలేదని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మహిళలకు తులా బంగారం ఇస్తామని ప్రచారం చేసింది, కానీ అధికారంలోకి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ "ఇవ్వలేము" అని చెప్పడం విపక్షాలకు ఆయుధంగా మారింది. "ఎన్నికల సమయంలో 'బంగారం' ఇస్తామని చెప్పి, పాలిత తర్వాత 'బడ్జెట్ లేకపోతుంది' అనడం మోసం" అంటూ ఃఖీూ నేతలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పుడు 'ప్రాక్టికల్ కాదు' అంటూ తప్పించుకోవడం మహిళలను మోసంమ చేయడం అనే విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. తెలంగాణలో పెళ్లి సమయంలో మహిళలకు ఆర్థిక సహాయం అవసరమని కల్యాణ లక్ష్మి పథకం రూపొందించింది. పేద కుటుంబాల్లో పెళ్లి ఖర్చులు 5–10 లక్షలకు చేరుకుంటాయి.. ఈ ఖర్చులో బంగారానికి ఎక్కువ వాటా. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా తులం బంగారం ఇస్తే ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. కానీ ప్రభుత్వం తమకు ఆర్థిక భారమని తప్పించుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి మోసం చేసిందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి నేతలు ఇప్పటికే విమర్శలు ప్రారంభించారు. "కాంగ్రెస్ ఎన్నికల ముందు 'బంగారం' చెప్పి, ఇప్పుడు 'ఇవ్వలేము'.. మహిళలను మోసం చేస్తున్నారు" అని కేటీఆర్ మండిపడ్డారు. మహిళల పథకాలు 'పేపర్ ప్రామిస్‌లు' మాత్రమే" అని విమర్శిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన తర్వాత తీవ్రమైన విమర్శలు వస్తున్నా ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వలేదు. ఎన్నికల సమయంలో మహిళల్ని విపరీతంగా ఆకర్షించిన అంశాల్లో తులం బంగారం పథకం కూడా ఒకటి. ఆ పథకం ప్రకటన వల్ల మహిళల ఓట్లు పెద్ద ఎత్తున పడి ఉంటాయని అంచనాలు ఉన్నాయి. కానీ ఇప్పుడు ఆ పథకాన్ని ఇవ్వలేమంటే ప్రజలు ముఖ్యమంగా మహిళలు అసంతృప్తికి గురవుతారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 'కల్యాణ లక్ష్మి పథకం' పెళ్లి సమయంలో పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే ముఖ్యమైన స్కీమ్. ూఅ/ూు/ఃఅ/ఇచీ/మైనారిటీలకు చెందిన అమ్మాయిల పెళ్లికి రూ. 1,00,116 సహాయం ఇస్తుంది. 2014లో కేసీఆర్ హయాంలో ప్రారంభమయింది. పేద కుటుంబాల్లో అమ్మాయిల పెళ్లి ఖర్చులు తగ్గించడం కోసం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు. 2014 నుంచి 10 లక్షలకు అమ్మాయిలకు పెళ్లిళ్లకు సాయం చేశారు. ఈ పథకానికి మరింత వాల్యూ యాడ్ చేసి ఓట్లు సంపాదించాలనుకున్న కాంగ్రెస్.. తులం బంగారం ప్రకటన చేసి ఇరుక్కుపోయింది. ఇప్పుడు పథకం ఇవ్వకపోతే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిలయినట్లే అవుతుంది.

# బీజేపీకి చెక్ పెట్టేందుకే పీకే ప్లాన్

పాట్నా జూలై 9, తెరవెనుక ఉంటూ గొప్ప పొలిటికల్ స్ట్రాటజిస్టుగా పేరు తెచ్చుకున్న ప్రశాంత్ కిషోర్ జనసురాజ్ పార్టీ పెట్టి పెద్దగా సక్సెస్ కాలేదు. కానీ ఆయన గత ఎన్నికల్లో పోటీ చేయలేదు. కానీ ఇప్పుడు తానే స్వయంగా ప్రత్యక్ష ఎన్నికల గోదాలోకి దూకారు. ఆయన స్థాపించిన జన సూరాజ్ పార్టీ కోర్ కమిటీ నిర్ణయం ప్రకారం.. బీహార్‌లోని అత్యంత హై-ప్రొఫైల్ అసెంబ్లీ స్థానమైన బాంకీపూర్ ఉపఎన్నికలో ప్రశాంత్ కిషోర్ అభ్యర్థిగా పోటీ చేయబోతున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై, ఇటీవల రాజ్యసభకు వెళ్లిన సీనియర్ నేత నితిన్ నబీన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఈ స్థానానికి జూలై 30, 2026 న ఉపఎన్నిక జరగనుంది. గత ఏడాది జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో స్వయంగా పోటీ చేయడానికి వెనుకడుగు వేసిన పీకే.. ఇప్పుడు ఏకంగా బీజేపీకి కంచుకోట లాంటి స్థానంలో పోటీకి దిగడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.ప్రశాంత్ కిషోర్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక పెద్ద రాజకీయ అనివార్యత దాగి ఉంది. గత 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ అంచనాలతో 238 స్థానాల్లో పోటీ చేసిన జన సూరాజ్ పార్టీ.. ఒక్క సీటులో కూడా గెలవలేక పూర్తిగా చాపచుట్టేసింది. ఈ ఘోర పరాజయం వల్ల పీకే సృష్టించిన పొలిటికల్ హైప్ ఒక్కసారిగా కరిగిపోయింది. పార్టీ ఉనికిని కాపాడుకోవాలన్నా, కేడర్‌లో తిరిగి ఉత్సాహం నింపాలన్నా తానే స్వయంగా యుద్ధరంగంలోకి రావాలని పీకే భావించారు. అందుకే, తదుపరి సార్వత్రిక పోరు దాకా ఆగకుండా, ఈ ఉపఎన్నికను తన రాజకీయ భవితవ్యానికి ఒక యాసిడ్ టెస్ట్ గా మార్చుకున్నారు. 1990ల కాలం నుండి గతంలో పట్నా వెస్ట్ గా ఉన్న ఈ నియోజకవర్గం బీజేపీకి అల్ట్రా-సేఫ్ సీటు. నితిన్ నబీన్ ఇక్కడి నుండి వరుసగా 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. పట్నా నగర పరిధిలోని అత్యంత ధనిక, విద్యావంతులైన ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో కమలం జెండాను కాదని వేరే పార్టీ గెలవడం దాదాపు అసాధ్యమనే టాక్ ఉందిఅయితే, ఇంతటి కఠినమైన నియోజకవర్గాన్ని పీకే ఎంచుకోవడం వెనుక కూడా ఒక స్ట్రాటజిస్ట్ మైండ్ దాగి ఉంది. బాంకీపూర్‌లో బీహార్‌లోనే అత్యధికంగా అక్షరాస్యత రేటు ఉంది. ఇక్కడి ఓటర్లు కుల సమీకరణాల కంటే అభ్యర్థి వ్యక్తిగత ఇమేజ్, విద్యార్హతలు చూసి ఓటు వేస్తారనే నమ్మకం పీకేకు ఉంది. బాంకీపూర్ ప్రజలు బీహార్‌లోనే అత్యంత చైతన్యవంతులు.. సరైన ప్రత్యామ్నాయం దొరికితే వారు మార్పు కోరుకుంటారు అని పీకే ఓటర్లను నేరుగా ఆకర్షిస్తున్నారు. పైగా, ఈ ఎన్నికను బీహార్ సీఎం సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి ఆర్నెల్ల పాలనపై ఒక రెఫరెండం గా ఆయన అభివర్ణిస్తున్నారు. ఒకవేళ ఇక్కడ ఓడిపోయినా బీజేపీ కోటలో గట్టి ఫైట్ ఇచ్చాం అని చెప్పుకోవచ్చు, పొరపాటున గెలిస్తే మాత్రం బీహార్ రాజకీయాల్లో జన సూరాజ్ తిరుగులేని శక్తిగా అవతరిస్తుందిప్రస్తుత గెలుపు అవకాశాలను అంచనా వేస్తే.. పీకేకు ఇది అత్యంత భారీ రిస్క్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. క్షేత్రస్థాయిలో బీజేపీ ఓటు బ్యాంక్ ఇక్కడ చాలా పటిష్టంగా ఉంది. పీకే రాకతో కాంగ్రెస్ నాయకుడు రిషి మిశ్రా లాంటి వారు మద్దతు ప్రకటిస్తున్నప్పటికీ.. అధికారిక ప్రతిపక్షమైన ఆర్జేడీ -కాంగ్రెస్ కూటమి మహాగఠ్‌బంధన్ ఇక్కడ సొంత అభ్యర్థిని నిలబెడితే ఓట్లు చీలిపోయి బీజేపీకి మరింత లాభం చేకూరుతుంది. పైగా బీహార్ మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ కొత్తగా పెట్టిన జన్శక్తి జనతా దళ్ తరఫున సామాజిక కార్యకర్త వీణా మాన్విని బరిలోకి దించడం కమలదళానికి రూట్ క్లియర్ చేస్తోంది.ఆగస్టు 3న వచ్చే ఫలితాల్లో పీకే గనుక ఇక్కడ డిపాజిట్ కోల్పోతే.. కేవలం ఢిల్లీ ఏసీ రూముల్లో కూర్చుని స్క్రిప్టులు రాసే కార్పొరేట్ స్ట్రాటజిస్టే తప్ప, గ్రౌండ్ లెవెల్ లీడర్ కాదంటూ ప్రత్యర్థులు ఆయన్ను రాజకీయంగా సమాధి చేసే ప్రమాదం ఉంది. అలా కాకుండా బీజేపీ మెజారిటీని భారీగా తగ్గించినా, లేదా అద్భుతం జరిగి గెలిచినా.. 2025 పరాభవానికి పీకే సరైన రివెంజ్ తీర్చుకున్నట్లవుతుంది. ఈ చావో రేవో పోరాటంలో పీకే మైండ్ గేమ్ గెలుస్తుందా, లేక కమలం కోట నిలుస్తుందా అనేది బీహార్ రాజకీయాల్లో ఇప్పుడు అత్యంత ఉత్కంఠ రేపుతోంది.

# గోశాలలతో హిందూ ఓటు బ్యాంక్ పై గురి

కరీంనగర్ జూలై 9, తెలంగాణ రాజకీయాల్లో సాంప్రదాయ కాంగ్రెస్ శైలికి భిన్నంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సరికొత్త వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీపై ఉన్న మైనారిటీ అనుకూల ముద్రను పక్కనపెట్టి, తెలంగాణ సమాజంలో బలంగా ఉన్న హిందూ సెంటిమెంట్‌ను తన వైపు తిప్పుకునేందుకు ఆయన పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగమే ఇటీవల రేవంత్ రెడ్డి వేగవంతం చేసిన సాఫ్ట్ హిందుత్వ రాజకీయం. హిందుత్వ నినాదం, ఆ సెంటిమెంట్ పూర్తిగా భారతీయ జనతా పార్టీ కి అనుకూలంగా మారకుండా, రాష్ట్రంలోని హిందూ ఓటు బ్యాంకును కాపాడుకోవడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ఈ నయా మార్క్ పాలిటిక్స్‌ను తెరపైకి తెచ్చారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ వ్యూహంలో అత్యంత కీలకమైన మైలురాయి.. నూతన సచివాలయ ప్రాంగణంలో ప్రతిష్టాత్మక నల్లపోచమ్మ ఆలయాన్ని అత్యంత వైభవంగా నిర్మించాలని నిర్ణయించడం, దానికి సంబంధించిన పనులను స్వయంగా పర్యవేక్షించడం. గతంలో నిర్మించిన సచివాలయ ఆలయాల కంటే మిన్నగా, తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా ఈ గుడిని తీర్చిదిద్దుతున్నారు. కేవలం నల్లపోచమ్మ ఆలయమే కాకుండా, సచివాలయంలోని శివాలయం, ఇతర అనుబంధ గుడుల పునర్నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తాము హిందూ ధర్మానికి బీజేపీ మాత్రమే హక్కుదారు కాదనే బలమైన సంకేతాన్ని పౌర సమాజంలోకి సీఎం రేవంత్ బలంగా పంపగలిగారు.హిందూ సమాజంలో అత్యంత పవిత్రంగా భావించే గోరక్షణపై రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో, ప్రభుత్వ సహకారంతో వేల సంఖ్యలో అత్యాధునిక గోశాలల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా అజెండా ఎమిటో తెలియచెప్పారు. దీనికి అదనంగా.. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన దేవాదాయ భూముల పరిరక్షణపై రేవంత్ రెడ్డి ప్రత్యేక నిఘా విభాగాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రముఖ ఆలయాలకు చెందిన వేలాది ఎకరాల భూములు కబ్జా కాకుండా డిజిటల్ మ్యాపింగ్ చేయించడం, వివాదాస్పద భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు శ్రీకారం చుట్టారు. అలాగే, యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి కొత్త పాలకమండలిని ఏర్పాటు చేసి, తిరుమల తరహాలో అటానమస్ బోర్డును తీసుకురావాలని భావించడం వెనుక కూడా దేవాలయాల స్వయంప్రతిపత్తిని గౌరవిస్తామనే సందేశం దాగి ఉంది. భద్రాచలం, వేములవాడ, జోగులాంబ గద్వాల వంటి చారిత్రాత్మక ఆలయాల అభివృద్ధికి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించడం రేవంత్ వ్యూహాత్మక పంథాకు అద్దం పడుతోంది. లోకసభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 8 స్థానాలు గెలుచుకుని, ఓట్ల శాతాన్ని భారీగా పెంచుకోవడమే రేవంత్ రెడ్డి ఈ రూట్ మార్చడానికి ప్రధాన కారణం. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, హైదరాబాద్ పరిసర జిల్లాల్లో హిందూ ఓటర్లు కాషాయం వైపు ఆకర్షితులవుతున్నట్లు ఇంటెలిజెన్స్ నివేదికలు స్పష్టం చేశాయి. ఈ ఓటు బ్యాంక్ మరింతగా చేజారితే రాబోయే గ్రేటర్ హైదరాబాద్ , వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. అందుకే, బీజేపీ కేవలం మాటలతో హిందుత్వ రాజకీయం చేస్తుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం ప్రభుత్వ నిధులు, అధికారిక కార్యక్రమాల ద్వారా 'చేతల హిందుత్వాన్ని' ప్రదర్శిస్తూ కమలదళం ఆయుధాన్ని నిర్వీర్యం చేస్తున్నారు.రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న ఈ సాఫ్ట్ హిందుత్వ వ్యూహం కాంగ్రెస్‌కు రాజకీయంగా శ్రీరామరక్షగా మారుతుందా లేదా అనేది రాబోయే గ్రేటర్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు తేల్చనున్నాయి. ఒకవైపు మైనారిటీ ఓటు బ్యాంకు దూరం కాకుండా చూసుకుంటూనే, మరోవైపు హిందూ సెంటిమెంట్‌ను గౌరవించడం అనేది కత్తిమీద సామే అయినప్పటికీ.. రేవంత్ రెడ్డి తన మార్క్ దూకుడుతో దాన్ని విజయవంతంగా నడిపిస్తున్నారు. ఈ వ్యూహం గనుక క్షేత్రస్థాయిలో పక్కాగా వర్కవుట్ అయితే, తెలంగాణలో తామే ప్రత్యామ్నాయం అని భావిస్తున్న బీజేపీకి ఇది గట్టి ఎదురుదెబ్బే అవుతుంది.

# పతాక స్థాయికి చేరుతున్న లొల్లి

హైదరాబాద్, జూలై 9, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో గత కొంతకాలంగా అంతర్లీనంగా సాగుతున్న అధికార ఆధిపత్య పోరు ఇప్పుడు బహిర్గతమై పతాక స్థాయికి చేరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలు, కేంద్రీకృత పాలనా శైలి క్యాబినెట్ సహచరుల్లో తీవ్ర అసహనానికి దారితీస్తోంది. కీలక వ్యవహారాల్లో తమకు కనీస ప్రాధాన్యత ఇవ్వకపోవడం, తమను కాదని ఇతర నేతలను సీఎం ప్రోత్సహిస్తున్నారనే భావన సీనియర్ మంత్రుల్లో గట్టిగా నాటుకుపోయింది. ఈ క్రమంలోనే మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖల తాజా వ్యూహాత్మక అడుగులు కాంగ్రెస్ పార్టీని డిఫెన్స్ లోకి నెట్టడమే కాకుండా, వివాదాన్ని ఢిల్లీ దాకా తీసుకెళ్లాయి.ఈ అంతర్గత రచ్చకు మొదటి కేంద్రబిందువుగా మారారు ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు. తన పరిధిలోకి రాని ఆర్థిక శాఖా పరమైన అంశాలపై ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ఆయన విసిరిన బహిరంగ సవాల్ చివరకు కాంగ్రెస్ మెడకు చుట్టుకుంది. తెలంగాణ భవన్‌కు వస్తానంటూ జూపల్లి చేసిన ఛాలెంజ్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అత్యంత వ్యూహాత్మకంగా వాడుకుని ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టారు.దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. "వ్యక్తిగతంగా సవాల్ విసిరినప్పుడు నేరుగా వెళ్లి తేల్చుకోవాలి కానీ, మొత్తం పార్టీని డిఫెన్స్‌లో పడేయడం ఏంటి?" అని అంతర్గత సమావేశాల్లో అసహనం వ్యక్తం చేసినట్లు లీకులు వచ్చాయి. సీఎం వ్యాఖ్యలతో తీవ్ర మనస్తాపానికి గురైన జూపల్లి, సోమవారం స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పర్యాటక శాఖ అధికారిక సమీక్షా సమావేశానికి ఉద్దేశపూర్వకంగానే డుమ్మా కొట్టారు. అంతటితో ఆగకుండా, అదే సమయంలో కొల్లాపూర్ బావిలో తాను హ్యాపీగా ఈత కొడుతున్న వీడియోలను సోషల్ మీడియాలో వదలడం ద్వారా.. తానేంటో సీఎంవోకు పరోక్షంగా ఒక బలమైన పొలిటికల్ సిగ్నల్ పంపారు.మరోవైపు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సైతం ముఖ్యమంత్రి వైఖరిపై తీవ్ర అసంతృప్తితో, ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఉమ్మడి వరంగల్ రాజకీయాల్లో కడియం శ్రీహరి ప్రాధాన్యతను వ్యతిరేకిస్తూ ఆమె గతంలోనే అసంతృప్తి లేఖ రాసినప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి కడియంకు వెన్నుదన్నుగా నిలవడం ఆమెకు మింగుడుపడటం లేదు. దీనికి తోడు, తన పరిధిలోని దేవాదాయ శాఖకు చెందిన అత్యంత కీలకమైన యాదగిరిగుట్ట ఆలయ బోర్డు ఏర్పాటు, చైర్మన్ నియామకం వంటి నిర్ణయాల్లో కనీసం మంత్రిగా ఉన్న తనకు ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా సీఎంవో ఏకపక్షంగా ఆర్డర్స్ పాస్ చేయడం ఆమెను తీవ్ర అవమానానికి గురిచేసింది. ఇప్పటికే వరంగల్ గ్రూపు రాజకీయాల్లో ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో, స్థానిక ఎమ్మెల్యేలతో కొండా కుటుంబానికి గ్యాప్ నడుస్తోంది. ఇప్పుడు ఏకంగా సీఎంవోనే తన శాఖలో నేరుగా జోక్యం చేసుకోవడంపై తీవ్ర కలత చెందిన కొండా సురేఖ.. రాష్ట్ర నాయకత్వం అనుసరిస్తున్న తీరును ఎండగడుతూ ఏఐసీసీ హైకమాండ్‌కు నేరుగా ఒక ఘాటు లేఖ రాయడానికి సిద్ధమవ్వడం కాంగ్రెస్ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది.నిజానికి తెలంగాణ కాంగ్రెస్ కేబినెట్‌లో ఈ స్థాయి గ్యాప్ రావడానికి సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న కేంద్రీకృత అధికార శైలి ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. పార్టీలో దశాబ్దాలుగా ఉన్న సీనియర్లు, తాము రేవంత్ కంటే సీనియర్లమని భావించే మంత్రులు సీఎంవో నుంచి వచ్చే కఠిన ఆదేశాలను, నియామకాలను అంత సులభంగా తీసుకోలేకపోతున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ వంటి వారు సైతం కొన్ని విషయాల్లో అసంతృప్తితో ఉన్నప్పటికీ, వ్యూహాత్మకంగా మౌనం వహిస్తున్నారు. కానీ, జూపల్లి, కొండా సురేఖలు మాత్రం తమ అసంతృప్తిని ప్రత్యక్షంగా, పరోక్షంగా బయటపెట్టి తిరుగుబాటు జెండా ఎగరేశారు.గ్రేటర్ మున్సిపల్ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో సొంత క్యాబినెట్ సహచరుల మధ్య సమన్వయం దెబ్బతినడం, ఏకంగా ఢిల్లీ అధిష్ఠానానికి లేఖలు రాసే పరిస్థితి రావడం రేవంత్ రెడ్డి లీడర్‌షిప్‌కు ఒక సవాల్‌గా మారింది. మరి ఈ అంతర్గత మంటలను చల్లార్చడానికి ఢిల్లీ పెద్దలు రంగంలోకి దిగి సర్దుబాటు చేస్తారా.. లేక రాబోయే రోజుల్లో జరిగే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ఈ అసంతృప్త నేతలకు గట్టి చెక్ పెడతారా అనేది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరంగా మారింది.

# సోలార్ ఫెన్సింగ్ తో పంటలకు రక్షణ

నల్గొండ, జూలై 9, ఒకప్పుడు కోతులు, అడవి పందుల గుంపులు ఆ గ్రామాల్లోని రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేసేవి. కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి అడవి పందులు, కోతులు పొలాలపై పడి ధ్వంసం చేసేవి. ఈ విధ్వంసం కారణంగా పెట్టుబడులు కూడా రాక రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. కానీ ఇప్పుడు ఆ రైతులకు వన్యప్రాణుల బెడద పూర్తిగా తొలగిపోయింది. సౌర విద్యుత్ కంచె సాంకేతికత వారి పంటలను కంటికి రెప్పలా కాపాడుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 30 మంది రైతులు సాధించిన ఉమ్మడి విజయమిది. జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు, స్థానిక స్వచ్ఛంద సంస్థల ఉమ్మడి ఆర్థిక, సాంకేతిక సహకారంతో వారు తమ పొలాల చుట్టూ ఈ సౌరకంచెలను ఏర్పాటు చేసుకున్నారు.జిల్లాలోని తుర్కపల్లి, భువనగిరి మండలాల్లో కోతులు, అడవి పందుల దాడితో రైతులు నిస్సహాయ స్థితిలో ఉన్న తరుణంలో పిలుపు అనే స్వచ్ఛంద సంస్థ ఈ సమస్య పరిష్కారానికి నడుం బిగించింది. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న దుస్థితిని సవివరంగా నాబార్డు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై సానుకూలంగా స్పందించిన నాబార్డు అధికారులు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొచ్చారు. ప్రాథమికంగా ప్రయోగాత్మక దశలో నలుగురు రైతులను ఎంపిక చేసి పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు. ఒక ఎకరా భూమి చుట్టూ సౌరవిద్యుత్ కంచె ఏర్పాటు చేయడానికి మొత్తం రూ.30 వేలు ఖర్చు కాగా.. అందులో రూ.19 వేల మొత్తాన్ని నాబార్డు గ్రాంటుగా అందించింది. మిగిలిన రూ.11 వేల మొత్తాన్ని రైతులు తమ వాటా కింద భరించారు. రైతులకు కేవలం నిధులు ఇవ్వడమే కాకుండా సోలార్ ప్యానెల్, బ్యాటరీ, ప్రత్యేక తీగలను కొనుగోలు చేసి ఇచ్చి వాటిని ఎలా నిర్వహించాలో శిక్షణ కూడా ఇచ్చారు.మొదటి విడత ప్రయోగం విజయవంతం కావడంతో.. ఆర్డీఎస్ఎస్, ఏఐడీ వంటి ఇతర స్వచ్ఛంద సంస్థలు దాతల సహాయంతో ముందుకు వచ్చాయి. వీటి సహకారంతో మరో 26 మంది రైతులు తమ పొలాలకు సౌరకంచెలను నిర్మించుకున్నారు. దీంతో మొత్తం లబ్ధిదారుల సంఖ్య 30కి చేరింది. గత యాసంగి సీజన్‌లో ఈ కంచెల రక్షణలో రైతులు ధైర్యంగా కూరగాయలు, మొక్కజొన్న పంటలను సాగు చేశారు. గత ఏడాది వన్యప్రాణుల దాడితో దెబ్బతిన్న అదే పొలాలు, ఈ ఏడాది పచ్చని పంటలతో, ఆశించిన ఫలసాయంతో కళకళలాడుతున్నాయి. తాము పండించిన పంట ఒక్క గింజ కూడా వృథా కాకుండా పూర్తిగా చేతికి దక్కుతోందని చుట్టుపక్కల గ్రామాల రైతులు సైతం తమ పొలాలకు వచ్చి ఈ సోలార్ కంచె పనితీరును ఆశ్చర్యంగా చూసి వెళ్తున్నారని కర్షలగడ్డ తండాకు చెందిన మహిళారైతు గుగులోతు శోభ ఆనందం వ్యక్తం చేశారుతెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం వన్యప్రాణుల సమస్య తీవ్రంగా ఉంది. కోతులు, అడవి పందులు వంటి జంతువుల కారణంగా రాష్ట్రంలో ఏటా దాదాపు 5 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలకు భారీ నష్టం వాటిల్లుతోందని అంచనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా మొక్కజొన్న, శనగ, వేరుసెనగ, చెరకు, జొన్న, సోయాబీన్, పొద్దుతిరుగుడు, కందులు, పెసలు, రకరకాల కూరగాయల తోటలు, పండ్ల తోటలు ఈ జంతువుల దాడికి తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. కేవలం పంటల నష్టమే కాకుండా.. పంటలను రక్షించుకోవడానికి ప్రయత్నిస్తున్న రైతులపై ఇవి గుంపులుగా దాడులు చేస్తున్నాయి. ఈ తరహా దాడుల వల్ల గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో 40 మందికి పైగా రైతులు ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.ఈ సౌర విద్యుత్ కంచె సాంకేతికత అత్యంత సురక్షితమైనది. పొలం చుట్టూ అమర్చిన తీగలను కోతులు, అడవి పందులు తాకగానే తక్కువ తీవ్రత కలిగిన విద్యుత్ షాక్ తగిలి అవి దూరంగా పారిపోతాయి. అదే సమయంలో పొలంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అలారం మోగటం వల్ల జంతువులు భయపడి ఆ పరిసరాల్లోకి రావడానికే సాహసించడం లేదు. ఈ వ్యవస్థలు పగటితో పాటు రాత్రి వేళల్లోనూ సమర్థవంతంగా పనిచేస్తాయి. అన్నింటికంటే ముఖ్యంగా.. ఈ కంచెల ద్వారా వన్యప్రాణులకు ఎలాంటి ప్రాణహాని జరగదు, కేవలం అవి భయపడి దూరంగా వెళ్తాయి. గతంలో రాత్రంతా నిద్ర లేకుండా కాపలా కాసే రైతులు ఇప్పుడు కంటినిండా నిద్రపోతున్నారు. ఈ విధానం రైతులకు ఎంతో లాభదాయకంగా ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ఒక ప్రత్యేక సోలార్ ఫెన్సింగ్ పాలసీని తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

## బొమ్మరాస్ పేట్ లో ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్ పర్యటన



వికారాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్ కడ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బొమ్మరాస్ పెట్ పరిధిలో నిర్మిస్తున్న జూనియర్ కళాశాల పనులను జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తో కలిసిపరిశీలించారు.

పనులు పూర్తి స్థాయిలో నాణ్యతతో చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని ఆయన సూచించారు. కళాశాల ప్రాంభోత్సవ సమయంలోపు అన్ని మౌలిక వసతులతో పాటు రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆయన సంబంధిత ఇంజనీర్లకు సూచించారు.

ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్ కు జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటా చారి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జడ్పీ సిఇఓ సుధీర్ లు పూల బోకెలతో స్వాగతం పలికారు.

ప్రిన్సిపల్ సెక్రటరీ తో పాటు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జడ్పీ సిఇఓ సుధీర్, ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు

## ప్రేమ వివాహం చేసుకున్న యువకుడిపై దాడి

మెదక్ ప్రేమ వివాహం చేసుకున్నాడని యువకుడి కుటుంబ సభ్యులపై యువతి బంధవులు దాడి చేసి యువతిని తీసుకెళ్లిన ఘటన ఇది. మెదక్ జిల్లా సలాబత్పూర్ గ్రామానికి చెందిన యువతిని ఎల్లపూర్ గ్రామానికి చెందిన ప్రణయ్ అనే యువకుడు ఈ నెల 6వ తేదీన ప్రేమ వివాహం చేసుకున్నాడు. కులాంతర వివాహం చేసుకుందని కోపంతో ప్రణయ్ కుటుంబ సభ్యులపై యువతి కుటుంబ సభ్యులు దాడికి దిగారు. యువతి ప్రణయ్తోనే ఉంటానని చెప్పడంతో ఇరు కుటుంబాలకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. తరువాత అనంతరం నాలుగు కార్లలో ప్రణయ్ ఇంటికి వెళ్లి, అతని కుటుంబ సభ్యులపై దాడి చేసి యువతిని బలవంతంగా తీసుకెళ్లారు.

# సింగరేణిలో క్రెడిట్ ఫైట్...

మణుగూరు, జూలై 9, తెలంగాణ ప్రజల, సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ నెరవేరింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని అత్యంత కీలకమైన తాడిచర్ల బొగ్గు బ్లాక్-2ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎలాంటి వేలం లేకుండానే నేరుగా ఈ మైన్‌ను కేటాయించడం సింగరేణి చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. అయితే, ఈ కేటాయింపు ప్రకటన వెలువడిన క్షణం నుంచే తెలంగాణ రాజకీయాల్లో 'క్రెడిట్ వార్' ముదిరింది. “ఇది మా వల్లే సాధ్యమైంది” అంటూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, కేటాయింపులు చేసిన బీజేపీ నేతలు పోటాపోటీగా క్లెయిమ్ చేసుకుంటున్నారు.గోదావరి లోయ బొగ్గు గనుల పరిధిలోని ములుగు కోల్ బెల్ట్ వాయువ్య ప్రాంతంలో తాడిచర్ల బ్లాక్-2 విస్తరించి ఉంది. దాదాపు 1,875 హెక్టార్ల పరిధిలో విస్తరించిన ఈ బ్లాక్‌లో భారీ బొగ్గు నిక్షేపాలు ఉన్నాయి. ఈ బ్లాక్‌లో దాదాపు 182 మిలియన్ టన్నుల నుంచి 434 మిలియన్ టన్నుల వరకు నాణ్యమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నాయి. ఇందులో లభించే బొగ్గు అత్యంత నాణ్యమైన జీ-8, జీ-9 గ్రేడ్‌కు చెందినది. ఇది ఎన్టీపీసీ, కేటీపీపీ వంటి భారీ విద్యుత్ కేంద్రాలకు ఎంతో అనుకూలం. ఈ గని ద్వారా ఏటా 5 నుంచి 6 మిలియన్ టన్నుల బొగ్గును 40-50 ఏళ్ల పాటు ఉత్పత్తి చేయవచ్చు. దీని ద్వారా రూ.64,000 కోట్లకు పైగా ఆదాయం, సుమారు 1,200 నుండి 3,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందని అంచనా. గతంలో తాడిచర్ల బ్లాక్-1ను టీజీ జెన్కోకు కేటాయించగా, బ్లాక్-2 కోసం కూడా జెన్కో ప్రయత్నించింది. కానీ, అంతిమంగా కేంద్రం దీన్ని సింగరేణికే దక్కేలా చేసింది.ఈ కేటాయింపు ఫైలుపై ప్రధాని నరేంద్ర మోడీ అనుమతితో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సంతకం చేశారు. 2020 నుంచి ప్రభుత్వ రంగ సంస్థలకు వేలం లేకుండా నేరుగా గనులు కేటాయించే పద్ధతి నిలిచిపోయినప్పటికీ, సింగరేణి కోసం ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు బీజేపీ చెప్తోంది. వేలం పాట లేకపోవడం వల్ల సింగరేణికి సుమారు రూ.2,550 కోట్ల ఆక్షన్ ప్రీమియం మిగిలిందని, రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి రూ.16,000 కోట్లు వస్తాయని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తాము తెలంగాణ ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని, గతంలో ఏ ముఖ్యమంత్రి లేఖలు రాసినా సాధ్యం కానిది తాము చేసి చూపించామని బీజేపీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్నాయి.మరోవైపు, రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరంతరం జరిపిన పోరాటాలు, కేంద్రంతో జరిపిన సంప్రదింపుల వల్లే ఇది సాధ్యమైందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఢిల్లీ స్థాయిలో గట్టి ఒత్తిడి తెచ్చారని, వేలంలో కాకుండా నేరుగా కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి పంపిన ప్రతిపాదనల వల్లే కేంద్రం దిగివచ్చిందని కాంగ్రెస్ వాదిస్తోంది.ఇక ప్రధాన ప్రతిపాక్షం బీఆర్ఎస్ సైతం ఈ క్రెడిట్ రేసులో వెనక్కి తగ్గడం లేదు. గత పదేళ్ల కాలంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాడిచర్ల బ్లాక్-2ను సింగరేణికి ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానాలు చేశామని, కేంద్రానికి వందలాది లేఖలు రాశామని గుర్తు చేస్తోంది. కార్మిక సంఘాల ద్వారా క్షేత్రస్థాయిలో తాము చేసిన ఆందోళనల ఫలితంగానే నేడు కేంద్రం ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని బీఆర్ఎస్ వాదిస్తోంది. కాంగ్రెస్ కేవలం ఇప్పుడొచ్చి బిల్డప్ ఇస్తోందని గులాబీ శ్రేణులు విమర్శిస్తున్నాయి.పొలిటికల్ క్రెడిట్ వార్ ఎలా ఉన్నప్పటికీ, వేలం ప్రక్రియ లేకుండా తాడిచర్ల-2 దక్కడం సింగరేణి ఆర్థిక పురోగతికి ఊపిరి పోసినట్లయింది. అయితే ఈ బ్లాక్‌లో ఎక్కువ భాగం అటవీ భూమి కావడంతో.. మైనింగ్ ప్లాన్, ఎన్విరాన్‌మెంటల్, ఫారెస్ట్ క్లియరెన్స్‌లు సాధించి పూర్తిస్థాయిలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించడానికి కనీసం రెండేళ్ల సమయం పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఆ ముగ్గురికి ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు

హైదరాబాద్ జూలై 9, తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బీఆర్ఎస్ పార్టీని వెంటాడుతూనే ఉంది. గత ప్రభుత్వ కాలంలో జరిగిన ఈ అక్రమ ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, రోజుకో మలుపు తిరుగుతూ చివరకు పార్టీ అగ్రనాయకత్వం వైపునకు దూసుకువస్తోంది. తాజాగా ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం తీసుకున్న ఒక కీలక నిర్ణయం బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో ముగ్గురు బీఆర్ఎస్ ముఖ్య నేతలను నిందితులుగా చేరుస్తూ సిట్ తుది నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తోంది.ఈ అక్రమ వ్యవహారానికి సంబంధించిన దర్యాప్తును దాదాపుగా కొలిక్కి తెచ్చిన సిట్, నిందితుల జాబితాలో కొత్తగా ఈ ముగ్గురు బీఆర్ఎస్ ముఖ్యులను చేరుస్తూ సప్లిమెంటరీ చార్జ్‌షీట్ సిద్ధం చేసింది. దీనిపై ఇప్పటికే న్యాయ నిపుణుల ఆమోదం కూడా లభించినట్లు తెలుస్తోంది. సాధారణంగా కేసుల విచారణ మధ్యలో కొత్త నిందితులను చేర్చాల్సి వచ్చినప్పుడు న్యాయస్థానంలో మెమో దాఖలు చేయడం ఒక పద్ధతి. సిట్ కూడా ముందస్తు జాగ్రత్తగా ఈ అభియోగపత్రంతో పాటే కోర్టులో మెమో దాఖలు చేయడానికి సర్వం సిద్ధం చేసుకుంది. సాంకేతికపరమైన అనుమతులు కూడా లభించడంతో, ఈ ముగ్గురిపై అధికారికంగా చట్టపరమైన చర్యలు ముందుకు పడనున్నాయి.సిట్ దర్యాప్తులో తేలిన గణాంకాలు, తేదీలు ఈ కేసు తీవ్రతను కళ్ళకు కడుతున్నాయి. ముఖ్యంగా 2023 నవంబరు 15 నుంచి నవంబరు 30వ తేదీ వరకు కేవలం 15 రోజుల వ్యవధిలోనే స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ కేంద్రంగా ఈ ఫోన్ అక్రమ ట్యాపింగ్ వ్యవహారం అత్యంత ఉధృతంగా సాగినట్లు సిట్ గుర్తించింది. ఈ స్వల్ప వ్యవధిలోనే ఏకంగా 4,013 మందిపై నిఘా ఉంచినట్లు దర్యాప్తులో తేలింది. వీరిలో 618 మందికి సంబంధించిన ఫోన్ సంభాషణలను అత్యంత అక్రమ పద్ధతిలో వినేందుకు ఎస్ఐబీ ప్రయత్నించిందని ఆధారాలతో సహా నిరూపితమైంది. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల వ్యూహాలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ భారీ ట్యాపింగ్ నెట్‌వర్క్ పనిచేసిందని స్పష్టమవుతోంది.ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ సీహెచ్ఓ టి.ప్రభాకర్ రావు నియామకం వెనుక ఉన్న మతలబులను సిట్ మొదటి నుంచీ అనుమానిస్తూనే ఉంది. విచారణలో భాగంగా ప్రభాకర్ రావు ఇచ్చిన సమాచారంతో పాటు, గత ప్రభుత్వంలో కీలక విభాగాల్లో పనిచేసిన ఉన్నతాధికారుల వాంగ్మూలాలు బీఆర్ఎస్ ముఖ్యులకు ఉచ్చుగా మారాయి. గత ప్రభుత్వంలో సీఎంఓ, హోంశాఖలో పనిచేసిన ఉన్నతాధికారుల నుంచి సిట్ ఇటీవలే కీలక వాంగ్మూలాలను సేకరించింది. తమపై ఉన్నతాధికారులు, రాజకీయ పెద్దల ఒత్తిడి వల్లే, వారి ఆదేశాల మేరకే తాము పనిచేయాల్సి వచ్చిందని పోలీసు ఉన్నతాధికారులు ఒప్పుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఒక మాజీ డీజీపీతో పాటు ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసిన ఒక ఉన్నతాధికారి ఇచ్చిన సమాచారం ఆధారంగానే ఈ ముగ్గురు బీఆర్ఎస్ ముఖ్యుల పాత్రపై సిట్ స్పష్టమైన ఆధారాలు సేకరించగలిగింది.అక్రమ ట్యాపింగ్ వ్యవహారంలో ఆ ముగ్గురు నేతల పాత్ర ఏమిటనేది సిట్ తన అభియోగపత్రంలో క్షుణ్ణంగా పొందుపరిచింది. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీకి అందిన ఎలక్టోరల్ బాండ్ల విషయంలో, నిధుల సమీకరణలో అక్రమ నిఘా ఏ విధంగా ఉపయోగపడిందనే కోణంలో ఒక ప్రముఖుడి పాత్రపై గట్టి ఆధారాలు లభించినట్లు తెలుస్తోంది. ఎవరిపై అక్రమంగా నిఘా ఉంచాలి, ఎవరి డేటా సేకరించాలి అనే విషయాలపై నేరుగా ఆదేశాలు ఇచ్చిన వారిపై సిట్ ఆధారాలను క్రోడీకరించింది. అయితే, ఇదే కేసులో గతంలో విచారణను ఎదుర్కొన్న ఒక కీలక మాజీ ప్రజాప్రతినిధికి మాత్రం ఈ అభియోగపత్రంలో ఉపశమనం లభించినట్లు తెలుస్తోంది. గతంలో ఆయనను విచారించినప్పటికీ, ప్రస్తుతానికి ఆయన పేరును నిందితుల జాబితాలో చేర్చలేదని సమాచారం.మొత్తంగా చూస్తే, ఒకప్పుడు కేవలం అధికారుల చుట్టూనే తిరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసు, ఇప్పుడు నేరుగా బీఆర్ఎస్ అగ్రనేతల గుమ్మం తొక్కడం ఆ పార్టీకి రాజకీయంగా పెద్ద దెబ్బేనని చెప్పవచ్చు. దర్యాప్తు సంస్థల వద్ద ఉన్న పక్కా ఆధారాలు, అధికారుల వాంగ్మూలాల నేపథ్యంలో ఈ ఫోన్ ట్యాపింగ్ భూతం బీఆర్ఎస్ పార్టీని రాబోయే రోజుల్లో మరింత తీవ్రంగా వెంటాడటం ఖాయంగా కనిపిస్తోంది.

## శంషాబాద్లో బొలెరో వాహనం బీభత్సం

రంగారెడ్డి శంషాబాద్ లో బొలెరో వాహనం బీభత్సం సృష్టించింది. బస్సు కోసం ఎదురు చూస్తున్న మహిళలపైకి దూసుకెళ్లింది. ఘటనలో ఇద్దరు మహిళలు మృతి చెందారు. సత్తం రాయి వద్ద బస్ స్టాప్లో ఎదురు చూస్తున్న మహిళలపైకి మిర్చి లోడ్తో వెళ్తున్న బొలెరో వాహనం దూసుకెళ్లింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.
ఇదే ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, జీబ్రా క్రాసింగ్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అనంతపురంలో హైటెన్షన్

అనంతపురం వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తన హత్యకు టీడీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆరోపించడం ఉద్రిక్తతకు దారి తీసింది. ధర్మవరం టీడీపీ ఇంఛార్జి పరిటాల శ్రీరామ్, కళ్యాణదుర్గం టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కుట్ర చేశారని, మంత్రి నారా లోకేష్ సహకరిస్తున్నారని అయన ఆరోపించారు. దాంతో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిపై ధర్మవరం టీడీపీ ఇంఛార్జి పరిటాల శ్రీరామ్, కళ్యాణదుర్గం టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మడకశిర టీడీపీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మండిపడ్డారు. దళిత ఎమ్మెల్యే ఎంఎస్ రాజును అడ్డుపెట్టుకుని పరిటాల శ్రీరామ్, కళ్యాణదుర్గం టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇంటి వద్ద ఆందోళనకు టీడీపీ ఎమ్మెల్యేలు పిలుపు నిచ్చారు. దానికి దీటుగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసారు. అయన ఇంటి వద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేసారు. ఇంటి వద్ద కు పార్టీ శ్రేణులకు అనుమతి నిరాకరించారు.

# ప్రజలు ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించాలి ఎంపి అరవింద్



నిజామాబాద్ ఎస్ ఐ ఆర్ అంశంపై ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేటర్లతో సమావేశమై, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై ఎంపి అరవింద్ ధర్మపుఇఉ దిశానిర్దేశం చేసారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని సూచించాను. ప్రతి డివిజన్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామేల్ కు వ్యతిరేకం కాదు ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిణామాలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి స్పందించారు. ఎంపి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంయమనం పాటించాలి. తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య మనస్పర్థలు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే ముందుల సామెల్ కు,ఎంపీగా నాకు ఎలాంటి పొలిటికల్ బ్యాగ్రౌండ్ లేదు.అయినా కాంగ్రెస్ కార్యకర్తలు అక్కున చేర్చుకుని మమ్మల్ని గెలిపించారు. నేను ఎమ్మెల్యే మందుల సామేల్ కు వ్యతిరేకం కాదని అన్నారు.
నేను తుంగతుర్తి నియోజకవర్గంలో మండల అధ్యక్ష పదవికి,పీఏసీఎస్ చైర్మన్ పదవికి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవికి ప్రమోట్ చేయలేదు. కార్యకర్తల అభిప్రాయం మేరకు ఎవరిని కోరుకుంటే వారికే పదవులు ఇద్దామని మందుల సామేల్ తో చెప్పాను. మందుల సామేల్ తీసుకునే నిర్ణయానికి నేను వ్యతిరేకం కాదు. నేను విదేశాల్లో ఉన్నప్పుడు మండల అధ్యక్షులను ప్రకటించారు.దీనిపై నాకు కాంగ్రెస్ కార్యకర్తలు ఫోన్ చేశారు. ఇదే అంశాన్ని నేను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకువెళ్ళాను.నిర్ణయం తీసుకున్నారు.ప్రకటన ఆపాలని కోరానని అన్నారు.
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వంత మండలం తిరుమలగిరి,నా స్వంత మండలం శాలి గౌరారం తుంగతుర్తిలోనే ఉన్నాయి. సూర్యాపేట,యాదాద్రి భువనగిరి డీసీసీ అధ్యక్షులు,పార్లమెంట్ అబ్జర్వర్ తో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తామని చెప్పాను. మండల స్థాయిలో కార్యకర్తలు ఎవరికి ఎక్కువ సపోర్ట్ చేస్తే వారికే అవకాశం ఇద్దాము. పదవుల కోసం రోడ్డు ఎక్కి కొట్టుకుంటే ప్రజల్లో చులకన అవుతాము. తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ క్యాడర్ సమన్వయం పాటించాలని అన్నారు.
మనకు పదవులు వచ్చాయి. మన గెలుపు కోసం పని చేసిన క్యాడర్ ను పట్టించుకోవాలి. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఏ వర్గానికి,ఏ కులానికి,ఏ మతానికి వ్యతిరేకం కాదు,అన్యాయం చేయాలనే ఆలోచన లేదు. ప్రజలు నమ్మకంతో మమ్మల్ని గెలిపించారు.అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మాపైన ఉందని అన్నారు.

## రెవెన్యూ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే భూ కబ్జాలు సిపిఐ నారాయణ

తిరుపతి శివారు ప్రాంతాల్లో జరుగుతున్న భూ కబ్జాలకు మంత్రి అనగాని, ఎమ్మెల్యే పులివర్తి నాని కారకులని సిపిఐ నేత నారాయణ ఆరోపించారు. రిటైర్డ్ ఆర్టీఓ, సీనియర్ సిటీజన్స్ నల్లపరెడ్డి ద్వారకనాథరెడ్డి, వనజాక్షి దంపతుల భూమి కబ్జా చేస్తున్నారు. రూ.కోట్లు విలువైన భూమిని వారికి అప్పగించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు.
అవిలాల సర్వే నంబర్ 476/1లో 3.17 ఎకరాల భూమిని రిటైర్మెంట్ బెనిఫిట్స్తో ద్వారకనాథరెడ్డి కొన్నారు. ఆ భూమి ప్రస్తుతం మంత్రి అనగాని బినామీ కైకలూరుకు చెందిన దోనేపూడి విష్ణు శివ నాగప్రసాద్ పేరుతో రిజిస్టర్ చేయించారు. రెవెన్యూ మంత్రి సహకారం లేకుండా ఆ రిజిస్ట్రేషన్ జరగదు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ భూకబ్జాలకు పాల్పడడం దారుణమని అన్నారు.

## రాజవొమ్మంగి మండల కేంద్రంలో నాటుసారాపై ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు..

## భారీగా పట్టుబడినట్లు ప్రచారం

రాజవొమ్మంగి మండల కేంద్రంలో అక్రమంగా సాగుతున్న నాటుసారా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఈరోజు ఆకస్మికంగా మెరుపు దాడులు నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది. కొంతకాలంగా మండల కేంద్రంలో నాటుసారా వ్యాపారం జోరుగా సాగుతోందన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి ఈ చర్యలకు దిగినట్లు తెలుస్తోంది.దాడుల సందర్భంగా కొంతమేర నాటుసారా, తయారీ సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం వినిపిస్తున్నప్పటికీ, దీనిపై ఎక్సైజ్ శాఖ నుంచి అధికారిక ధృవీకరణ ఇంకా వెలువడలేదు. పలువురిని విచారిస్తున్నట్లు సమాచారం ఉన్నా, ఎవరినైనా అదుపులోకి తీసుకున్నారా లేదా కేసులు నమోదు చేశారా అన్న వివరాలు స్పష్టత రావాల్సి ఉంది.

## రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అరెస్ట్

అనంతపురం రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ని అనంతపురంలోని శ్రీనగర్ కాలనీలో పోలీసులు అరెస్ట్ చేసారు. టీడీపీ ఎమ్మెల్యేల ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు వెళ్తుండగా అరెస్ట్ చేసారు. పోలీసుల తీరుకు నిరసనగా వైసీపీ నేతలు, కార్యకర్తలు ధర్నాకు దిగారు.

## మరో గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

నాగర్కర్నూల్ అమ్రాబాద్ మండలం మన్ననూరులోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. ఉదయం అల్పాహారం తిన్న 26 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. స్కూలు సిబ్బంది వారిని చికిత్స నిమిత్తం మన్ననూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ బెడ్స్ లేక విద్యార్థులను నేలపై పడుకోబెట్టి వైద్యులు చికిత్స అందించారు. తరువాత బాధితులను అచ్చంపేట ఆసుపత్రికి తరలించారు. త్రాగునీరు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని విద్యార్థుల ఆవేదన.

## భర్త ఆస్తిలో వాటా కోసం కోడలి దీక్ష

## మామ ఇంటి ఎదుట ఆందోళన ,న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి



పిఠాపురం గోకవాడ గ్రామానికి చెందిన గరగ కృష్ణస్వాతి తన భర్త సంపాదించిన ఆస్తిలో తనకు రావాల్సిన హక్కు కల్పించాలని కోరుతూ.. మామగారి ఇంటి ఎదుట దీక్ష చేపట్టింది. కరోనా సమయంలో తన భర్త మృతి చెందిన అనంతరం ఆస్తి పంపకాల్లో తనకు అన్యాయం జరుగుతోందని ఆమె ఆరోపించింది. పలుమార్లు కుటుంబ సభ్యులను సంప్రదించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపింది. దీంతో న్యాయం జరిగే వరకు దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేసింది. సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులు జోక్యం చేసుకుని తనకు చట్టబద్ధంగా రావాల్సిన వాటా ఇప్పించాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

## ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 10% డైట్ చార్జీలు పెంపు

అమరావతి రాష్ట్రంలోని ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లో చదువుతోన్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. విద్యార్థుల డైట్ (మెస్) ఛార్జీలను 10 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర సచివాలయంలో సంక్షేమ శాఖలపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో సీఎం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్థిక శాఖ అధికారులు వచ్చే ఏడాది వరకు వాయిదా వేయాలని సూచించినప్పటికీ, విద్యార్థుల పౌష్టికాహారాన్ని దృష్టిలో ఉంచుకుని సీఎం చంద్రబాబు నాయుడు ఈ పెంపును ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) రెండో త్రైమాసికం నుంచే వర్తింపజేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవితాల్లో విద్య ద్వారానే మార్పు వస్తుందని ఆయన నొక్కిచెప్పారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించేందుకు వీలుగా ఇకపై హాస్టళ్ల స్థానంలో పెద్ద ఎత్తున గురుకులాల (రెసిడెన్షియల్ స్కూళ్లు) నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్కు ధీటుగా తీర్చిదిద్దాలని, వీటిలో నెట్జీరో విధానాన్ని, బయో డైవర్సిటీ పార్కుల తరహా వాతావరణాన్ని తీసుకురావాలన్నారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ల తక్షణ మరమ్మత్తుల కోసం రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ మైదానంలో నూతన ఐరన్ షెడ్ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్




మహబూబ్నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ మైదానంలో నూతనంగా నిర్మించిన ఐరన్ షెడ్ను జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ జానకి, సమక్షంలో ప్రారంభించారు.
ఈ ఐరన్ షెడ్ నిర్మాణానికి గతంలో విధులు నిర్వహించిన జిల్లా కలెక్టర్ చొరవతో డీఎంఎఫ్టీ (ఆఓఈఖ) నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందని, ఆ నిధులతో ఈ నిర్మాణం పూర్తయి నేడు ప్రజలకు, పోలీసు శాఖకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి మరియు సమర్థవంతమైన పరిపాలనలో అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. జిల్లా యంత్రాంగంలోని వివిధ శాఖల మధ్య సమన్వయం, సహకారం ఉండటం వల్ల పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొన్నారు. పోలీసు శాఖ ప్రజా భద్రత కోసం నిరంతరం సేవలందిస్తోందని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు.
అనంతరం జిల్లా ఎస్పీజానకి, మాట్లాడుతూ, పోలీసు శాఖ అవసరాలను గుర్తించి డీఎంఎఫ్టీ నిధుల ద్వారా మంజూరు చేసి ఐరన్ షెడ్ నిర్మాణానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, యూనిట్ల నుండి సిబ్బంది తరచూ అధికారిక విధుల నిమిత్తం వస్తుంటారని, వారు వేచి ఉండే సమయంలో ఎండ, వర్షం వంటి ఇబ్బందులు లేకుండా ఈ ఐరన్ షెడ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే పోలీసు పరేడ్లు, సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర అధికారిక కార్యక్రమాల నిర్వహణకు కూడా ఈ షెడ్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, ఆర్ఐలు కృష్ణయ్య, నాగేష్, అశోక్ కుమార్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో డిప్యూటీ ఈవోగా బాధ్యతల స్వీకారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో గతంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏఈఓ గా విధులు నిర్వహించిన శ్రీ ప్రతాప్ నవీన్ అనంతరం బదిలీపై శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం, యాదగిరిగుట్టకు వెళ్లి అక్కడ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డీఈఓ గా పదోన్నతి పొంది కొంతకాలం సేవలందించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు తిరిగి తమ మాతృ సంస్థ అయిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి బదిలీ కాగా, ఆలయ కార్యనిర్వహణాధికారి ఈవో ఎల్.రమాదేవి ఆదేశాల మేరకు గురువారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు చేపట్టే ముందు ప్రతాప్ నవీన్ గారు శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదం,స్వామివారి శేషవస్త్రం,లడ్డూ ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.అనంతరం డిప్యూటీ ఈవో కార్యాలయ చాంబర్లో ఆలయ ఉద్యోగుల సంఘం తరఫున ప్రతాప్ నవీన్ కి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘ నాయకులు, ఆలయ అధికారులు, ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మనం కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ అయి ప్రభుత్వ అసమర్థత వల్ల పేపర్ లీక్ అయితే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది.రాహుల్ గాంధీసరైన విద్యా విధానం రావాలని ఈ పోరాటంలో విద్యార్థులంతా భాగస్వామ్యం కావాలని తల్లిదండ్రుల సూచనల తో భవిష్యత్ భారత దేశ నిర్మాణం ఉండాలని విద్యా విధానంలో మార్పులు రావాలని కోరుకుంటున్నాం. ప్రపంచలో ఏదైనా మార్చగలిగే శక్తి విద్యార్థి లోకానికి ఉంది ఆనాడు కాలేజీ ఎన్నికల్లో విద్యార్థి నాయకుడిగా గెలిచి అధ్యక్షుడిగా, ఎంపీగా,మంత్రి మీతో మాట్లాడుతున్నఎంతటి శక్తినైనా మనం మార్చగలుగుతాంకేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ అమిత్ షా ల నాయకత్వంలో జరుగుతున్న అవినీతి, పేపర్ లీకేజీ ల,రాజ్యాంగం కాపాడుకుంటూ,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ భాగస్వామ్యం కావాలి. పేపర్ లీకేజీ కి బాధ్యత వహించి దేశంలో విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి, విద్యార్థుల భవిష్యత్తు కి రాహుల్ గాంధీ పోరాటంలో అందరం భాగస్వామ్యం కావాలి.

## గతంలో ఓటు వేసినా ఎన్యుమరేషన్ ఫామ్ తప్పనిసరిగా నింపాల్సిందే మాజీ మంత్రి హరీశ్ రావు విజ్ఞప్తి



సిద్దిపేట ఓటరు జాబితా సవరణ కోసం చేపట్టిన ఎస్ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు ఎన్యుమరేషన్ ఫామ్ నింపాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన స్వయంగా తన ఓటరు ఎన్యుమరేషన్ ఫామ్ నింపి బీఎల్ఓకు అందజేశారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.గతంలో జరిగిన మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేశాం కదా, ఇప్పుడు మళ్లీ కొత్తగా అప్లికేషన్ నింపాల్సిన అవసరం లేదని ఎవరూ అపోహ పడవద్దు.గతంలో మీరు ఓటు వేసినా సరే, ఇప్పుడు ఈ ఎన్యుమరేషన్ ఫామ్ నింపి ఇస్తేనే మీ ఓటు హక్కు జాబితాలో భద్రంగా ఉంటుంది.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్క పౌరుడు విధిగా భాగస్వామ్యం కావాలి.ప్రజలందరూ తమ ఇళ్ల వద్దకు వచ్చే బీఎల్ఓ, బీఎల్ఏ లకు పూర్తిగా సహకరించాలి.ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటరు ఎన్యుమరేషన్ ఫామ్స్ నింపి, ఈ నెల 24 లోగా సంబంధిత అధికారులకు అందజేయాలని హరీశ్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు


## బద్వేల్ మున్సిపాలిటీ పట్టణం చెత్త కుప్పలుగా మారుతున్నా పట్టించుకోని మున్సిపల్ అధికారులు.

### కార్మికుల పైన పెత్తనం చెలాయించడం తెలిసిన కమిషనర్ గారు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిర్లక్ష్యం.




బద్వేలు సిపిఐ కార్యాలయం జే వి భవనం నందు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దుళ్ళపల్లి బాలు మాట్లాడుతూ...........
ఈ మధ్యకాలంలో బద్వేల్ పట్టణంలో చెత్త కుప్పలు ఎక్కడపడితే అక్కడ కుప్పలుగా చేరి బద్వేల్ పట్టణం చెత్తమయంగా మారుతున్న పరిస్థితులను చూస్తున్నామని మున్సిపల్ కమిషనర్ గారు పట్టణ పరిశుభ్రత గురించి పట్టించుకోవడం మర్చిపోయారని. పట్టణాభివృద్ధి డ్రైనేజీ పరిశుభ్రత మీద పెట్టాల్సిన శ్రద్ధ కార్మికులను వేధించడం మీద శ్రద్ధ చూపిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే బద్వేల్ పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని అలాంటి కార్మికులను వేధించడం మున్సిపల్ కమిషనర్ గారికి తగదని. బద్వేల్ పట్టణం సుందరీకరణలో భాగంగా కాలువలు రోడ్లు పునర్మాణం ప్రారంభించాలని 32 కోట్ల నిధులు తెచ్చామని చెప్పడం జరిగింది అవి ఎక్కడ ప్రారంభించారు ఎక్కడ ఖర్చు పెట్టారు ఎస్సీ కాలనీలలో ఎక్కడ ఎంత ఖర్చు చేశారు శ్వేత పత్రం విడుదల చేయాలని. సిద్ధవటం రోడ్ లో చికెన్ షాపుల వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు కాల్వ నిర్మాణం పనులు చేపట్టి పక్కనే ఉన్నటువంటి మట్టిని తొలగించకపోవడం కారణంగా ఆ మట్టి వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందని దీనివల్ల జనాలు ఇబ్బంది పడుతున్నారని రోడ్లను సరిచేయకుండా రోడ్లు శుభ్రంగా లేవని కార్మికులను వేధించడం ఎంతవరకు సబబుఅని.బద్వేల్ పట్టణంలో వార్డుల వారిగా తిరుగుతున్న సమస్యలను గుర్తించి పరిష్కారం దిశగా ఆలోచించకుండా కార్మికులను వేధించడం సరైనది కాదని వారు అన్నారు ఉన్నటువంటి డ్రైనేజీ పట్టణంలో సమస్యలను పేరుకుపోతున్న చెత్తను తొలగించడం పై దృష్టి సారించాలని ఆయన అన్నారు. పట్టణంలో వీధి కుక్కలు పిచ్చికుక్కలు వీరవిహారం చేస్తున్నాయని వీటిని అరికట్టడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ.జివెల్ నరసింహ ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి మునిర్షం. బాబు. పాల్గొన్నారు

## ఫిర్యాదుదారులు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటలకు రావాలి: పోలీస్ కమిషనర్



సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి ప్రజలు తమ ఫిర్యాదులు రోజంతా వివిధ సమయాల్లో వస్తుండటంతో ప్రతి ఒక్కరి సమస్యలను సమర్థవంతంగా స్వీకరించి పరిష్కరించే ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో సిద్ధిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్, సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఫిర్యాదులు ప్రతి పని దినంలో మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు స్వయంగా స్వీకరించనున్నారు.అందువల్ల సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఫిర్యాదుదారులు కమిషనరేట్ కార్యాలయాన్ని ఆయా సమయంలోనే సంప్రదించాలని తెలిపారు.

## రాజనగరం నియోజకవర్గంలో వ్యవసాయాన్ని పండగ చేస్తాం: ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

### పురుషోత్తపట్నం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి విడుదల

రాజనగరం నియోజకవర్గంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని, అన్నదాతల ముఖాల్లో ఆనందం చూసే వరకు విశ్రమించనని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు. గురువారం సీతానగరం మండలం, పురుషోత్తపట్నం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రుడా ఛైర్మన్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి, కాకినాడ జిల్లా టీడీపీ ఇంచార్జ్ శ్రీ జ్యోతుల నవీన్ గారు పాల్గొన్నారు.×ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు, వాటి మరమ్మతులు, పెండింగ్ బిల్లులు మరియు నిధుల మంజూరుపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు ప్రత్యేక దృష్టి సారించారు. దీనిపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి , మంత్రి నారా లోకేష్ గారికి మరియు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఫలితంగా నియోజకవర్గంలో సాగునీటి వసతులు మెరుగుపడుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.×ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చినందున, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా, సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సహకారంతో ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆధునీకరణ పనులు సరవేగంగా జరుగుతున్నాయని, రైతులకు సాగునీరు అందించడం తన రాజకీయ జీవితంలో మర్చిపోలేని సంఘటన అని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరియు ప్రభుత్వ సహకారంతో పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తున్నామని హామీ ఇచ్చారు.×ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# సేవ మార్గమే లయన్ వుండ్రు శ్యామ్ బాబు ఆశయం.

**ఘనంగా లయన్ వుండ్రు శ్యామ్ బాబు పుట్టినరోజు వేడుకలు**

**పలువురికి తోపుడు బండ్లు,కుట్టు మిషన్లు,స్టడీ కిట్లు,చీరలు**

**పంపిణీ ఉచిత వైద్య శిబిరశీ**

**ప్రతి మనిషి సేవా మార్గంలో నడవాలి**

**జిల్లా కాంగ్రెస్ మెడికల్ సేల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ**







**ఖమ్మం/వైరా ప్రతినిధి జూలై 09 ప్రజాబలం:**వైరాలో లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు జిల్లా జిఈటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్ బాబు పుట్టినరోజు వేడుకలు లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో ముగ్గురుకు తోపు డు బండ్లు మహిళ లకు రెండు ఉచిత కుట్టు మిషిన్లు 20వార్డు లో ఉచిత వైద్య శిబిరం విద్యార్థుల కు స్టడీ మెటీరియల్ మహిళల కు చీరల పంపిణీ చేశారు. కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ మెడికల్ సేల్ అధ్యక్షులు లయన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ విచ్చేసి మాట్లాడుతూ శ్యామ్ బాబు కృషి పట్టుదలతో ఎదిగి సమాజానికి సేవ చేయాలి అనే ఉదేశం తో గత 16 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్లో సేవలందిస్తున్నారని తెలిపారు ప్రతి మనిషి సేవా మార్గంలో నడిచి సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనుషుల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా పదిమంది మన పేరు చెప్పుకునే విధంగా వారి మనసులో మన స్థానం సంపాదించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు మనకున్న మార్గాల ద్వారా పేదలును నిరుపేదలను ఆదుకోవడం మనందరి కర్తవ్యం అని తెలిపారు. శ్యాం బాబు పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమం నిర్వహించడం పట్ల ఉండు శ్యాంబాబు వరలక్ష్మి దంపతులను అభినందించారు అనంతరం శ్యాం బాబు మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో ఆదర అభిమానులతో నా బాధ్యత మరింత పెరిగిందని అన్నారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపి న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం మూడు లయన్స్ క్లబ్బులు 20 వార్డు మిత్రబృందం సభ్యులు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావుజిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పెనుగొండ ఉపేంద్రరావు జోన్ చైర్మన్ తోటకూర శ్రీకాంత్ రీజియన్ సెక్రటరీ వై బుచ్చిరామారావుక్లబ్ మహిళా కోఆర్డినేటర్ 12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత20 వ వార్డు కౌన్సిలర్ వుండ్రు వరలక్ష్మి లయన్స్ క్లబ్బుల అధ్యక్షులు కొల్లా రాంబాబు ఉయ్యూరు రామకృష్ణ గద్దె నీరజ సెక్రెటరీ కొదుమూరి రవి జాలమహాలక్ష్మి సుగ్గల మాధవి కోశాధికారి కొదుమూరి భాగ్యలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు జాల పుల్లారావు నూకల ప్రసాదరావు ఏపూరి రాజారావు కొమిరిశెట్టి శ్రీధర్ చింతలపూడి వెంకటేశ్వరరావు చెరుకూరి శ్రీనివాసరావు మరియు పువ్వాళ్ళ రాము బిక్య గుమ్మడిదల వెంకట నారాయణ గంగవరపు కిషన్ రాయ్ లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ సిబ్బంది 20వ వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు

## టీయూడబ్ల్యూజే హెచ్ -143 కార్యవర్గాన్నీ సన్మానించిన డి.ఎస్.పి, సీఐ







**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి --09** టీయూడబ్ల్యూజే హెచ్ - 143 వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం గురువారం రోజున వేములవాడ డిఎస్పి శ్రీనివాసులు టౌన్ సీఐ వీరప్రసాద్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి, సీఐలను ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గం శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని డిఎస్పి శ్రీనివాసులు టౌన్ సిఐ వీరప్రసాద్ శాలువతో సత్కరించి వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య తో పాటు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్తంభంగా కీలక బాధ్యతను నిర్వహిస్తోందని ప్రజలకు వాస్తవాలను చేర్చడంలో పాత్రికేయుల పాత్ర అత్యంత ముఖ్యమని శాంతి భద్రతల చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం సామాజిక సమస్యను వెలుగులోకి తీసుకురావడంలో పోలీస్ శాఖ- మీడియా పరస్పర సహకారం ఎంతో అవసరమని. వాస్తవాల ఆధారంగా వార్తలను ప్రచురించడం ద్వారా ప్రజల్లో మీడియాపై విశ్వాసం మరింత బలపడుతుందని పాత్రికేయుల సంక్షేమం కోసం కూడా నూతన కార్యవర్గం కృషి చేయాలని వారన్నారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు -జిల్లా అధ్యక్షులు లాక్ పాషా మాట్లాడుతూ ప్రజల్లో శాంతి భద్రతలు నెలకొల్పడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని ముఖ్యంగా వేములవాడ పట్టణంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిగా పెంపొందిస్తూ ప్రజల్లో స్నేహపూర్వక తస్సంబంధాలు కొనసాగిస్తూ ఫ్రెండ్లీ పోలింగ్ సింగ్ దిశగా ప్రజలకు మరింత చేరువయ్యారని మీడియాకు పోలీస్ శాఖకు పరస్పర సహకారం ఎప్పటికీ ఉంటుందని వారన్నారు ఈ కార్యక్రమంలో , జిల్లా ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, జిల్లా క్రమశిక్షణ కమిటీ మెంబర్ సయ్యద్ రసూల్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, ముఖ్య సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, జితేందర్ రావు, ఉపాధ్యక్షులు సిహెచ్ దేవరాజ్, విష్ణు, కోశాధికారి పంపరి నాగరాజు, ఫహాద్, జింక శ్రీధర్, కమటాల విజయ్, దెబ్బేటి ప్రవీణ్, శ్రీ రామోజు వేణు, సంటి రాజేందర్, షబ్బీర్, గంగాధర్, పండుగ స్వామి, నవీన్, ఆసిమ్, వరి లక్ష్మీనారాయణ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి.
# రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్.




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 09 ములుగు** భూముల రీ సర్వే, నక్ష భూముల అంశాలపై రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను దశలవారీగా చేపడుతోందని తెలిపారు.

తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడంతో పాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు.

డీజీపీఎస్ , రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే చేపట్టాలని ఆదేశించారు.

రీ సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ఆయా గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు.

రీ సర్వేలో రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

సోమవారం నుంచి సర్వేయర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందికి బ్యాచ్ల వారీగా సమగ్ర శిక్షణ నిర్వహించి అనంతరం అన్ని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు.

జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల పనితీరును శాఖ సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలని, డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు.

ప్రతి గ్రామంలో రీ సర్వే నాణ్యతతో నిర్వహించాలని, సర్వేలో ఉపయోగించే ఆధునిక పరికరాల వినియోగాన్ని సాంకేతికంగా పర్యవేక్షించే వ్యవస్థ అందుబాటులో ఉందని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు.

రీ సర్వేలో పాల్గొనే లైసెన్స్డ్ సర్వేయర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందజేస్తుందని తెలిపారు.

భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో అసాధారణ జాప్యం పై ఉన్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, సాధారణ విధులు నిర్వహించడానికి కోర్టు ఆదేశాలు అవసరమా అని హైకోర్టు ప్రశ్నించిందని తెలిపారు.

ప్రస్తుతం ప్రతి అధికారి వద్ద పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై హైకోర్టు వివరణ కోరుతోందని, స్పందించేందుకు నాలుగు వారాల గడువు లభించిందన్నారు.

రెవెన్యూ కార్యాలయంలోనూ భూ భారతి దరఖాస్తులు 60 రోజులకు మించి పెండింగ్లో ఉండకూడదని, పెండింగ్ దరఖాస్తులను అత్యంత త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గారి సమక్షంలో ములుగు జిల్లా ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకారం
## జిల్లా ఆత్మ చైర్మన్ గా చిటమట రఘు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 09 ములుగు** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట పెద్దపీట వేస్తున్న తరుణంలో రైతుకు ప్రభుత్వం నుంచి ఉందే పథకాలు రైతుల సమస్యలు పరిష్కారానికై ములుగు జిల్లాలో మంత్రి గారి సమక్షంలో ములుగు జిల్లా ఆత్మ కమిటీ ఏర్పాటు చేస్తూ ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ గా చిటమట రఘు ఆత్మ డైరెక్టర్లలను ప్రమాణ స్వీకారం మంత్రి గారి ఆధ్వర్యంలో చేయించారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా లాభం చేకూరుతుందని మంత్రి అన్నారు ప్రతి ఒక్కరు నిస్వార్థంగా పనిచేసే ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని మంత్రి అన్నారు

## జోగిపేటలో యువకుడు (అంజి) అనుమానాస్పద మృతి
## మృతుని కుటుంబంలో విషాదం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 9 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా,** జోగిపేట పట్టణానికి చెందిన యువకుడు (అంజి) అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది, ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియ రాలేదు, సమాచారం అందుకున్న పోలీసులు, సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.. మృతికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు(అంజి )మృతితో, కుటుంబ సభ్యులు మరియు బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు

# మహారాష్ట్రలో భూకంపం..
# రిక్టర్ స్కేల్పై 4.6గా నమోదు

మహారాష్ట్రలోని మరాత్వాడా ప్రాంతంలో అర్ధరాత్రి దాటిన తర్వాత వరుస భూకంపాలు సంభవించాయి. నాందేడ్, పర్భానీ, హింగోలి జిల్లాల్లో గురువారం తెల్లవారుజామున 1:37 గంటల నుండి 3:23 గంటల మధ్య నాలుగు సార్లు భూమి కంపించింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్పై గరిష్టంగా 4.6గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని సమాచారం.

# ఓటర్ జాబితా సవరణకు చేయూత



**రాజేంద్రనగర్ ప్రజా బలం ప్రతినిధి 9 జూలై 2026**జూన్ 25 లగాయతు బూతులెవల్ అధికారులు చేపట్టిన ఓటర్ జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) జరుగుతున్న విధి విధానాలలో బి ఎల్ ఓ లతో పాటు స్థానిక ప్రజలు ఫారమ్ లు పొందడానికి మరియు పూరించడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతు అసంతృప్తిగా వున్నారు, అట్టి సమస్యలకు పరిష్కార నిమిత్తం నెక్నంపూర్ గవర్నమెంట్ పాఠశాల ఎదురుగా ఉన్న కుంబగల్ల ధన్రాజ్ ఆఫీస్ వద్ద ఉదయం 10 నుండి 1 తదనంతరం సాయంత్రం 4 నుండి 7 వరకూ ప్రజల సహాయర్థం ల్యాప్ ట్యాఫ్ ద్వారా, ఇతరాత్రా విషయ పరిజ్ఞానంలో చేతనైన సహాయ సహకారాలు అందించడానికి గానూ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటు ఇతోచిత సహాయం అందించడం జరిగినదన్ని గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, దేవిప్రియ, ఆలస్యం నవీన్ కుమార్, షేక్ ఆరి, రాజేంద్రప్రసాద్ తదితరులు తెలిపారు. మణికొండ, నెక్నంపుర్ డివిజన్ నివాసిత ప్రతి స్థానిక పౌరుడు ఇట్టి సేవలను ఉపయోగించు కోవాలని కొరడమైనది.

# ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**జహీరాబాద్, జూలై 9 ప్రజా బలం ప్రతినిధి:** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ మున్సిపాలిటీ కమిషనర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ జి. ప్రభాకర్ గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 33, 34 వార్డులను సందర్శించి ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ ఫారాల పంపిణీ సక్రమంగా జరుగుతున్న తీరును పరిశీలించిన కమిషనర్, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని కమిషనర్ జి. ప్రభాకర్ పేర్కొన్నారు.

# అల్గోల్ రహదారి అభివృద్ధికి హామీ




**అల్గోల్, జూలై 9 ప్రజా బలం ప్రతినిధి:** అల్గోల్ గ్రామ ప్రధాన రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతూ గ్రామ సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ చైర్మన్, అధ్యక్షుడు ఎం.డి. ఫహీమ్ ఖురేషీకి వినతిపత్రం అందజేశారు.

అల్గోల్ మైనారిటీ హాస్టల్‌ను సందర్శించిన సందర్భంగా ఫహీమ్ ఖురేషీని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్, గ్రామ ప్రధాన రహదారి దుస్థితిని వివరించి, నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఫహీమ్ ఖురేషీ, రహదారి అభివృద్ధి అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే అల్గోల్‌కు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# కల్ కుడా గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ సూర్య కళ రాములు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 9 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం కాల్ కూడా గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ సూర్య కళ రాములు వర్షాల వల్ల చెత్తాచెదారంతో పిచ్చి మొక్కలతో గ్రామ పరిసరాలు అపరిశుభ్రతను గమనించిన గ్రామ సర్పంచ్ సూర్యకల రాములు గడ్డి మందుమందు పిచికారి చేయించడం జరుగుతుందని తెలిపారు పరిసరాల అపరిశుభ్రత వల్ల ప్రజలకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురవుతాయని విష జ్వరాలు డెంగ్యూ మలేరియా వంటి వివరాలు రాకుండా ముందుగానే పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని పరిసరాలుపరిశుభ్రత కార్యక్రమ ము ప్రారంభించడం జరిగిందని తెలిపారు గ్రామ అభివృద్ధిలో భాగంగా వీధిలైట్లు మోరీలు పరిశుభ్రత తడి చెత్త పొడి చెత్త ఇలా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామ పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర్యకళ రాములు, వాడు నెంబర్లు, పెద్దలుయువకులుకార్యక్రమంలోపాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే మాణిక్ రావు జన్మదిన వేడుకలు



**జహీరాబాద్, జూలై 9 ప్రజా బలం ప్రతినిధి:** జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల మనసులు గెలుచుకున్న జనహృదయ నేతగా, జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ నియోజకవర్గ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు అల్లాడి నర్సింలు, తంజీం, మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ వెంకటేశం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండి మోహన్, కౌన్సిలర్లు మహిపాల్, దీపక్, జాకీర్, విశ్వేశ్వర్, ప్రవీణ్, శంకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యువ నాయకులు, విద్యార్థి నాయకులు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ దేవుజ



**జహీరాబాద్ జులై 9 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మండల పరిధిలోని రంజోల్ గ్రామంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జహీరాబాద్ ఆర్డీవో దేవుజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, తరగతి గదుల నిర్వహణ, వసతి గృహ పరిస్థితులు, భోజన సదుపాయాలు, తాగునీటి సరఫరా, పరిశుభ్రత, విద్యుత్, మరుగుదొడ్లు, వైద్య సదుపాయాలు వంటి అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో ఆర్డీవో మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, చదువులో ఎదురవుతున్న ఇబ్బందులు, వసతి గృహంలో ఉన్న పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు నిర్భయంగా చదువుకునేలా, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా పాఠశాల యాజమాన్యం మరింత శ్రద్ధ వహించాలని సూచించారు.

అలాగే, పాఠశాలలో శుభ్రతను క్రమం తప్పకుండా పాటించాలని, వంటగది, భోజనశాల, వసతి గదులు, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడంతో పాటు, మెనూ ప్రకారం ఆహారం సరఫరా చేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని ఆర్డీవో దేవుజ స్పష్టం చేశారు. అవసరమైన మౌలిక వసతులపై వెంటనే నివేదిక అందించాలని కూడా అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ దశరథ్, సంబంధిత శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడిన అధికారులు

మేడ్చల్ కీసర రెవెన్యూ నాగారం గ్రామ పరిధిలోని 87/2 ఫీలింగ్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని కీసర తాసిల్దార్ కు జిల్లా కలెక్టర్ కు గ్రామ పెద్దలు అందరు కలిసి కోట్ల విలువైన భూమిని కబ్జాకు గురైంది అని ఫిర్యాదు చేశారు , రెవెన్యూ హైడ్రా అధికారులు విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. దాదాపు మూడున్నర కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కీసర ఎమ్మార్వో యాదగిరి రెడ్డి మాట్లాడుతూ నాగారంలోని సర్వే నెంబర్ 87/2 ప్రభుత్వ భూమి కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులు అందాయి రెవెన్యూ సిబ్బంది సర్వే నిర్వహించి ప్రభుత్వ సీలింగ్ భూమి ఉంది అని తేలడంతో అక్రమ నిర్మాణాల ఈరోజు తొలగించడం జరిగింది. ప్రభుత్వ సీలింగ్ భూమిలో మున్సిపల్ శాఖ నుండి గతంలో అనుమతులు తీసుకున్న ఈ అనుమతులను రద్దు చేయమని మున్సిపల్ శాఖకు లేక ద్వారా తెలపడం జరిగింది . ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాల జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కీసర తాసిల్దార్ తెలిపారు.

## ఎమ్మెల్యే మాణిక్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**జహీరాబాద్, జులై 9 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ నాయకులు పురుషోత్తం రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



మల్కాజిగిరి కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ శ్రీమతి సుమతి ని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం ఎంతో ఆనందంగా, గౌరవంగా భావిస్తున్నాను.

ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, నిబద్ధతతో కూడిన సేవా దృక్పథం, సమర్థవంతమైన నాయకత్వం, ప్రజలతో సాన్నిహిత్యం కలిగిన పోలీసింగ్ ద్వారా ఆమె ఇప్పటికే విశిష్ట సేవలను అందించారు. మహిళా సాధికారతకు, నిజాయితీతో కూడిన పరిపాలనకు ఆమె ఒక స్ఫూర్తిదాయకమైన అధికారి. మల్కాజిగిరి కమిషనరేట్‌కు ఆమె నాయకత్వంలో మరెన్నో విజయాలు చేకూరాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

ఈ సందర్భంగా మెహబూబ్ కాలేజ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, ఆర్‌జీఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్, అక్షర వాగ్దేవి స్కూల్ (కొంపల్లి) ఛైర్మన్ శ్రీ పి.ఎల్. శ్రీనివాస్ గారితో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం విశేషంగా భావిస్తున్నాను.

ఎన్. అలేఖ్య ప్రతాప్, అకాడెమిక్ డైరెక్టర్, అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్, ఆర్‌జీఆర్ సిద్ధాంతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, మరియు సరోజిని నాయుడు వనితా మహావిద్యాలయం పాలక మండలి సభ్యురాలిగా, ఈ స్ఫూర్తిదాయకమైన సందర్భంలో పాల్గొనడం నాకు గర్వకారణం.

ఐపీఎస్ శ్రీమతి సుమతి గారి సమర్థ నాయకత్వంలో మల్కాజిగిరి కమిషనరేట్ మరింత అభివృద్ధి చెంది ప్రజలకు ఆదర్శవంతమైన సేవలు అందించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

## తెలంగాణ ఉద్యమకారులుగా గంగపుత్రులకు గుర్తించి నియమిత పదవులలో ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలి

### టిజిఎస్ రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ అమరజ్యోతి ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశంలో తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న సాంప్రదాయ మత్యకార గంగపుత్ర కులస్తులను ఉద్యమకారులుగా గుర్తింపుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నియమిత పదవులలో సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ఉద్యమ కమిటీ సభ్యుడు శాసన మండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాంకు వినతి పత్రం అందచేసారు ఈ సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో ఉద్యమ నాయకులుగా ఎంతో కీలకంగా వ్యవహరించిన వరంగల్ ఉమ్మడి జిల్లాకు ఉద్యమ నాయకులు ప్రముఖ న్యాయవాది అంబటి శ్రీనివాస్ గంగపుత్ర ప్రముఖ విద్యావేత్త దోలి సత్యనారాయణ గంగపుత్రులకు రాష్ట్ర ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలంటూ తెలంగాణ రాష్ట్రంలో సాంప్రదాయ మత్యకార గంగపుత్ర కులస్తులు కేవలం చేపల వేట చేపలం అమ్మకమే కుల వృత్తిగా జీవనం సాగిస్తూ నిరు పేదరికంలో ఉన్నారన్నారు కావున గంగపుత్ర కులాన్ని తెలంగాణ ఉద్యమ సంఘంగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వ నియమిత పదవులలో సంక్షేమ పథకాలలో గంగపుత్రులకు మొదటి ప్రాధాన్యత కల్పించగలరని తెలంగాణ ఉద్యమ కమిటీని విజ్ఞప్తి చేశారన్నారు

## సత్తుపల్లి కేంద్రంగా మ్యూల్ ఖాతాల దందా..

### రూ.4.70 కోట్ల సైబర్ మోసం కేసులో ఇద్దరి అరెస్టు



**సత్తుపల్లి ప్రతినిధి జూలై 9 ప్రజాబలం:** హైదరాబాద్‌లో వెలుగుచూసిన రూ.4.70 కోట్ల భారీ సైబర్ మోసం కేసులో సత్తుపల్లి కేంద్రంగా మ్యూల్ బ్యాంకు ఖాతాల నెట్‌వర్క్ నడుస్తున్నట్లు దర్యాప్తులో బయటపడింది. హానర్ హోమ్స్ సంస్థ ఎండీ ఫొటోను వాట్సాప్ డీపీగా పెట్టుకుని సంస్థ అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌ను నమ్మబలికి రూ.4.70 కోట్లు కాజేసిన కేసులో ఇద్దరిని హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు.

సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖా గోయల్ వెల్లడించిన వివరాల ప్రకారం.. హానర్ హోమ్స్ ఎండీ స్వప్నకుమార్ పేరుతో వాట్సాప్‌లో వచ్చిన సందేశాలను నిజమని భావించిన ఏజీఎం సుధాకర్ రెండు విడతల్లో రూ.1.80 కోట్లు, రూ.2.90 కోట్లు వేర్వేరు బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. అనంతరం అసలు ఎండీతో మాట్లాడిన తర్వాత తాను మోసపోయినట్లు గుర్తించి జూలై 2న ఫిర్యాదు చేశారు.

దర్యాప్తులో రూ.1.80 కోట్లు బదిలీ అయిన ఐసీఐసీఐ బ్యాంకు కరెంట్ ఖాతా కొత్తపేటకు చెందిన మండవల్లి శివనాగరాజు పేరుపై ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే అప్పటికే ఆ మొత్తం వివిధ ఖాతాలకు మళ్లించబడింది. తన బ్యాంకు ఖాతాను సైబర్ నేరగాళ్లకు వినియోగించేందుకు ఇచ్చినందుకు శివనాగరాజుకు రూ.4 లక్షల కమిషన్ అందినట్లు పోలీసులు తెలిపారు.

విచారణలో శివనాగరాజు తన ఖాతాను సత్తుపల్లికి చెందిన దోసపాటి కృష్ణసాయికి అప్పగించినట్లు వెల్లడించడంతో అతడిని కూడా అరెస్టు చేశారు. కృష్ణసాయి సైబర్ నేరగాళ్లకు ఏజెంట్‌గా వ్యవహరిస్తూ మ్యూల్ ఖాతాలను సమకూరుస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

గతంలో కూడా సత్తుపల్లి కేంద్రంగా దాదాపు రూ.600 కోట్ల మేర సైబర్ నిధులు మ్యూల్ ఖాతాల ద్వారా బదిలీ అయినట్లు దర్యాప్తులో తేలిందని అధికారులు పేర్కొన్నారు. రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో నమోదైన సైబర్ మోసాలకు సంబంధించిన రూ.2.49 కోట్లు కూడా శివనాగరాజు ఖాతాల ద్వారా వెళ్లినట్లు గుర్తించారు.

ఇంకా హానర్ హోమ్స్ నుంచి బదిలీ అయిన మరో రూ.2.90 కోట్లకు ఉపయోగించిన బంధన్ బ్యాంకు ఖాతాపై దర్యాప్తు కొనసాగుతోందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో తెలిపింది.

డీజీ శిఖా గోయల్ మాట్లాడుతూ, కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామికవేత్తలు పెద్ద మొత్తాల ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వాట్సాప్ లేదా ఇతర ఆన్‌లైన్ సందేశాలను నమ్మి నిధులు బదిలీ చేయకుండా, సంబంధిత వ్యక్తులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి ధృవీకరించుకున్న తర్వాతే లావాదేవీలు నిర్వహించాలని సూచించారు.

స్థానిక ఆరోపణలు: సత్తుపల్లిలోని వినాయక గ్రాండ్ హోటల్ కాంప్లెక్స్‌లో శ్రీ రాఘవేంద్ర ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ నిర్వహిస్తున్న దోసపాటి కృష్ణసాయి స్థానిక ప్రజల క్రెడిట్ కార్డులు, బ్యాంకింగ్ వివరాలను దుర్వినియోగం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నాడని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**సత్తుపల్లి ప్రతినిధి జూలై 9ప్రజాబలం:** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు.

ముందుగా తన నివాసంలోనే ఎస్ ఐ ఆర్ దరఖాస్తును స్వయంగా నింపి ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపాలిటీ 18వ వార్డులోని ఆషా హాస్పిటల్ రోడ్, 3వ వార్డులోని అంబేద్కర్ కాలనీలో బి ఎల్ వో లు, బి ఎల్ ఎ లు ఇంటింటికి వెళ్లి నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ నమోదు కార్యక్రమాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడిన ఎమ్మెల్యే, కార్యక్రమం పురోగతిపై వివరాలు తెలుసుకొని, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా, వేగవంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, దీూలు, దీూలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న మహిళకు 5 లక్షల ఎల్ఓసీ అందజేత



**సత్తుపల్లి ప్రతినిధి జూలై 9 ప్రజాబలం:** ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న సత్తుపల్లి మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన షేక్ నజీమాకు రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు.

ఈ సందర్భంగా బాధితురాలు త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ జగన్నాథం శీను, 8వ వార్డు కౌన్సిలర్ శరత్ చంద్ర, కాంగ్రెస్ నాయకుడు కమల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 09** ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారి జన్మదినం సందర్భంగా గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్ పి సుధీర్ రామ్నాథ్ కేకన్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, డి.ఎస్.పి రవీందర్, సిఐ లు తదితరులు. పాల్గొన్నారు.

## జన్మదినాన్ని పురస్కరించుకొని మొక్కను నాటిన మంత్రి దనసరి అనసూయ సీతక్క




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 09 ములుగు** జన్మదినం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి శుభకార్యాన్ని ఒక మొక్క నాటడంతో ప్రారంభించే అలవాటు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

నేటి అవసరాలకే కాకుండా భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు.

జన్మదినాలు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటడం ద్వారా సమాజానికి స్ఫూర్తినివ్వాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిపుల చంద్రకళ, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పచ్చని పల్లెలో బెల్ట్ జోరు

## గ్రామాలలో బార్లను తలపిస్తున్న బెల్టుషాపులు..
## ఆదాయమే లక్ష్యంగా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం...
## గుల్ల అవుతున్న మద్యం ప్రియులు జేబులు..
## చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖా ధికారులు





**చంద్రుగొండ జూలై 9 ప్రజాబలం ప్రతినిధి,–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లో మండల కేంద్రం తో పాటు పరిసర ప్రాంతం మరియు గ్రామాల్లో గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. అయినా కూడా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు మాకు ఏమీ సంబంధం లేనట్టుగా, చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల రిటైల్ మద్యం షాపుల వ్యాపారాలకు అడ్డగోలుగా లాభాలు వస్తున్నాయి.

పల్లెల్లో బెల్టుషాపులు దందా జోరుగా సాగుతోంది

. పల్లెలు, మారుమూల గ్రామాల్లో రాత్రింబవళ్లు మత్తులో జోగుతున్న యి. గ్రామాలు, తండాలలో పుట్టగొడుగుల్లా బెల్టుషాపులు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్టు షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి పాలు అవుతున్నాయి మండల లో ప్రధాన కేంద్రం గా అధికార వైన్ షాప్ కు నిత్యం వచ్చే మద్యం ప్రియులకు ఎమ్మార్పీ ధరల కు అమ్మకాలు చేస్తున్నారు. కానీ సిండికేట్ కారణంతో విచ్చలవిడిగా పెరిగిపోతున్న బెల్ట్ షాప్ నిర్వాహకులు వల్ల క్వాటర్ 30/రూ. లు హాఫ్ పై 60/రూ. లు ఫుల్ పై కనీసం 120/రూ. లు బీర్ పై 50/రూ. లు అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్ షాపుల్లో లేని బ్రాండ్లు బెల్ట్ షాప్ లో ఉండడం గమనార్హం. ప్రతి ఒక గ్రామంలో వీధి వీధికి బెల్ట్ షాప్ వెలవటంతో ఆంతర్యమేమిటో అర్థంకాని పరిస్థితి. ఒక్కమాటలో చెప్పాలంటే సంబంధిత అధికారులు, కేవలం గుడుంబా స్థావరాల పై దృష్టి పెట్టడంతో పరోక్షంగా బెల్టుషాపులు నిర్వాహకులను పెంచి పోషించినట్లుశీదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ 5 మండలం లో మొత్తం గ్రామ పంచాయతీలు 104 ఉండగా మొత్తం గ్రామ పంచాయతీల్లో సుమారు 1000 పైగా బెల్టుషాపులు నిర్వాహకులు బెల్టుషాపులు నడుపుతున్నారు.పట్టణ ప్రాంతాల్లో, మండల కేంద్రాల్లో రాత్రి సమయంలో మద్యం దొరకదు కానీ గ్రామాలలో ఏ మధ్య రాత్రి అయిన బెల్టు షాపు తలుపు తట్టిన చాలు (ఏ టీ ఎం) లాగ కావలసిన మద్యం ప్రత్యక్షం అవుతుంది. ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లుగా మద్యం ప్రియులు వ్యవహారం ఉంది.

**పెడదారి పడుతున్న యువత...**

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు నిర్వహణతో ప్రధానంగా యువత పెడదారిలో ప్రయాణిస్తుంది. ఎంతో విలువైన తమ భవిష్యత్తును అబాసుపాలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో రాత్రి మద్యం అమ్మకాలు చేయడం వల్ల యువత మద్యం మత్తులో ఏం చేస్తున్నారో అర్థం కాకుండా అయిపోయింది. కొన్ని సందర్భాల్లో తమ విలువైన ప్రాణాలను కూడా యువత పోగొట్టుకున్న సంఘటనలు ఉన్నాయి.

**పేరుకు కిరాణం.. అమ్మేది మద్యం**

5 మండలంలో పలు గ్రామాల్లో ఎక్కువమంది పేరు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్ లు పెట్టుకుని మరీ మద్యం విక్రయిస్తున్నారు. కిరాణం దుకాణం దగ్గర మద్యం సేవించి ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్టుషాపులు కారణంగా మద్యం ఏరులై పారుతుంది.పచ్చని సంసారంలో మద్యం చిచ్చు

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారంలో చిచ్చు పెడుతోంది. దీంతో పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వేచిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో భార్య భర్తలు గొడవలు పడి మద్యం మత్తులో క్షణికావేశం లో ఏమి జరిగింది అనే తెలుసుకునే లోపు కుటుంబంలో ఉన్న వ్యక్తులు అనాధలుగా మారిపోతున్నారు.

**పట్టించుకోని అధికారులు**

**గ్రామాల్లో మద్యం అమ్మకాలు**

సిండికేట్ గా మారడం తో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హోటల్ లు కిరాణా షాపులు, బెల్టు షాపు గా తయారవుతున్నాయి. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జన దేంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు. మద్యం షాపులు రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి గ్రామాల్లో రోడ్డు పక్కన దర్జాగా మద్యం విక్రయిన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇకనైనా ఎక్సైజ్ శాఖ తో పాటు పోలీస్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి గ్రామాలలో, తండాలలో పట్టణాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను సీజ్ చేయాలని, తండాలలో, గ్రామాలలో, ప్రజలు, యువత మద్యానికి బానిస కాకుండా కఠినమైన ఆంక్షలు విధించాలని సామాన్య ప్రజలు వేడుకుంటున్నారు..

# గ్రామ పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయాలి.

**ప్రణాళికాబద్ధమైన పాలనతోనే గ్రామాభివృద్ధి సాధ్యం.**
**గ్రామాభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర.**
**16వ ఆర్థిక సంఘం నిధులను నిబంధనల ప్రకారమే వినియోగించాలి.**
**మంత్రి దనసరి అనసూయ సీతక్క.**






**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 09 ములుగు** గ్రామ పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయాలని, ప్రణాళికాబద్ధమైన పాలనతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామాభివృద్ధిలో సర్పంచులే కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని,16వ ఆర్థిక సంఘం నిధులను నిబంధనల ప్రకారమే వినియోగించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.

గ్రామ పంచాయతీలను బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే లక్ష్యంతో గురువారం ములుగు లీలా గార్డెన్ లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇటీవల ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పాలన, చట్టాలు, విధివిధానాలు, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, నిధుల వినియోగం, గ్రామ పంచాయతీ స్థిరమైన యాక్షన్ ప్లాన్ అమలు, ఆర్థిక నిర్వహణ, పారదర్శక పాలనపై సమగ్ర అవగాహన కల్పించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు గ్రామ పంచాయతీ చట్టాలు, తమ అధికారాలు, బాధ్యతలు, విధులు, ఆర్థిక నిబంధనలు, పరిపాలనా విధానాలపై పూర్తి అవగాహనతో పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి పనులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వార్షిక కార్యాచరణ ప్రణాళిక ఆధారంగా చేపట్టాలని, గ్రామసభలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని అన్నారు.

16వ ఆర్థిక సంఘం నిధులు అమల్లోకి వస్తున్న తరుణం లో ప్రతి సర్పంచ్ నిధుల మార్గదర్శకాలు, వినియోగ విధానం, అనుమతించబడిన పనులు, వ్యయ నియమాలను పూర్తిగా తెలుసుకోవాలని తెలిపారు. గతంలో అవగాహన లోపంతో కొందరు సర్పంచులు నిబంధనలకు విరుద్ధంగా నిధులు వినియోగించి ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.

టైడ్ ఫండ్స్, అన్‌టైడ్ ఫండ్స్, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరులకు వంటి ప్రతి నిధికి ప్రత్యేక నిబంధనలు ఉంటాయని, ఆయా నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీల స్వంత ఆదాయాన్ని పెంపొందించేందుకు పన్నులు, ఫీజుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్థికంగా గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలని అన్నారు.

జీపీ–సాప్ ద్వారా గ్రామ అవసరాలను గుర్తించి, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, హరితహారం, పర్యావరణ పరిరక్షణ, గ్రామ రహదారులు, మురుగు నీటి పారుదల, ప్రజా ఆరోగ్యం, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి పనిని నాణ్యతతో, పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీతనంతో అమలు చేయాలని తెలిపారు.

ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే ప్రత్యేక నిధులకు ప్రత్యేక విధానాలు ఉంటాయని, వాటిని గ్రామ పంచాయతీ నిధులతో కలిపి వినియోగించరాదని స్పష్టం చేశారు. ప్రతి నిధిని దాని ఉద్దేశానికి అనుగుణంగా మాత్రమే వినియోగిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు ప్రజలకు చేరువవుతాయని, గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధి దిశగా తీర్చిదిద్దేందుకు ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

అంతకు ముందు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, స్వచ్ భారత్ మిషన్ డైరెక్టర్ ములుగు జిల్లా

ప్రత్యేక అధికారి సురేష్ బాబు సర్పంచులకు శిక్షణ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,

వైస్ చైర్మన్ సారంగం డి పి ఓ వెంకయ్య, పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ఎం డి ఓ లు, ఎంపి ఓ లు, గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 09 ములుగు** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క జన్మదినం సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎం.సంపత్ రావు ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గురువారం ములుగు మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ అధికారులు కె. కోమరయ్య, శిరీష, రఫిక్, రాజు, వై. యశ్వంత్, డి. రాజు, సందీప్, గోపాల్ రావు, ధర్మనాయక్, సిద్దార్థ్ రెడ్డి, లాల్ నాయక్ తదితర నాయకులతో పాటు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలు సముద్రం పాలు కాకుండా పంట పొలాలకు మళ్లించాలిరి ఎంపీ వద్దిరాజు డిమాండ్

గోదావరి జలాలు వృథాగా సముద్రం పాలు కాకుండా సద్వినియోగంలోకి తేవాల్సిన గురుతర బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరించడం బాధాకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో విస్తారంగా కురిసిన వర్షాల వల్ల గోదావరి నదిలోకి వరద పోటెత్తి మేడిగడ్డ వద్ద ప్రస్తుతం 90 క్యూసెక్కులు ప్రవాహం కొనసాగుతున్నదని తెలిపారు.ఈ నీళ్లు కిందకు వృథాగా వెళ్లి బంగాళాఖాతం పాలవ్వకుండా కన్నేపల్లి పంపుల ద్వారా అన్నారం,సుందిళ్ల,రంగనాయక సాగర్,కొండపోచమ్మ రిజర్వాయర్లను నింపేయకపోవడం విచారకరమన్నారు.ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బుధవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, బీఆర్ఎస్ పట్ల రేవంత్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com